1
నవతెలంగాణ
మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట
మంగళవారం 6 జూన్ 2023



విద్యుత్ రంగంలో తెలంగాణ నెంబర్ వన్

మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీతారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి

నవ తెలంగాణ నర్సాపూర్

విద్యుత్ రంగంలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే నెంబర్ వన్‌గా నిలిచిందని రాష్ట్ర మహిళా కమిషన్ చైర్పర్సన్ సునీతారెడ్డి, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి అన్నారు. సోమవారం నర్సాపూర్ పట్టణంలోని సాయి కృష్ణ కల్యాణ మండపంలో తెలంగాణ రాష్ట్ర అవతరణ ఉత్సవాల్లో భాగంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో విద్యుత్ ప్రగతి దశాబ్ది ఉత్సవాలు నిర్వహించారు. ముందుగా విద్యుత్ శాఖ అధికారులు విద్యుత్ శాఖ ద్వారా ప్రజలకు అందిస్తున్న సేవలను వివరించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మహిళా కమిషన్ చైర్ పర్సన్ సునీత రెడ్డి, ఎమ్మెల్యే మదన్ రెడ్డిలు మాట్లాడుతూ .గత ప్రభుత్వాల హయాంలో కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి ఉండేదని అన్నారు .బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో రైతులకు 24 గంటల నాణ్యమైన విద్యుత్ ను అందించడం జరుగుతుందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో నాణ్యమైన విద్యుత్తును సరఫరా చేయడం వల్ల ప్రపంచ దేశాల పారిశ్రామికవేతలు మన రాష్ట్రంలో పరిశ్రమలను పెట్టేందుకు ముందుకు వస్తున్నారన్నారు. గతంలో వ్యవసాయం దండగ అన్నారని ప్రస్తుతం వ్యవసాయాన్ని పండగల చేస్తున్నారన్నారు .తెలంగాణ రాష్ట్ర పథకాలు దేశానికి ఆదర్శంగా నిలుస్తున్నాయి అన్నారు. ముఖ్యమంత్రి కెసిఆర్ ఎప్పటికప్పుడు ప్రజాప్రతినిధులను. అధికారులను సంఘటితం చేసి రాష్ట్రాన్ని అభివృద్ధి పరిచేలా చూస్తున్నారన్నారు. అనంతరం విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో రూపొందించిన కలపత్రాలను విడుదల చేశారు.. ఈ కార్యక్రమంలో లేబర్ వెల్ఫేర్ బోర్డ్ చైర్మన్ దేవేందర్ రెడ్డి, అదనపు కలెక్టర్ సింగ్, గ్రంధాలయ చైర్మన్ చంద్ర గౌడ్, జిల్లా కోఆప్షన్ నెంబర్ మన్సూర్, నర్సాపూర్ మున్సిపల్ వైస్ చైర్మన్ నయుముద్దీన్ , ఆత్మ కమిటీ చైర్మన్ గొర్రె వెంకటరెడ్డి, పిఎసిఎస్ చైర్మన్ లు రాజు యాదవ్, ,వెంకటరామిరెడ్డి ,జడ్పిటిసి బాబ్యానాయక్ తదితరులు పాల్గొన్నారు.



ఖరీఫ్ షురూ

- వేసవి దుక్కుల దున్నకం పనుల్లో రైతులు
- విత్తనాలు, ఎరువుల సేకరణ
- నారుమళ్లు సిద్ధం చేస్తున్న వైనం
- 7,19,538 ఎకరాల్లో పంటల సాగు
- గతేడాది కంటే 6 వేల ఎకరాల్లో పెరగనున్న సాగు విస్తీర్ణం

ఖరీఫ్ సీజన్ ప్రారంభమైంది. నైరుతి రుతుపవనాలు కాస్త ఆలస్యమయ్యే అవకాశమున్నా అన్నదాతలు మాత్రం సాగుకు సన్నద్ధమయ్యారు. ఇప్పటికే వేసవి దుక్కులు దున్ని సిద్ధం చేశారు. విత్తనాలు, ఎరువుల్ని సమకూర్చుకుంటున్నారు. జూన్‌లో వర్షాలు పడితే వెంటనే విత్తనాలు విత్తుకునే పనులు ఊపందుకోనున్నాయి. వ్యవసాయ శాఖ ఖరీఫ్ సాగు ప్రణాళికల్ని సిద్ధం చేసింది. రైతులకు అవసరమైన విత్తనాలు, ఎరువుల్ని సరఫరా చేసేందుకు సిద్ధమయ్యారు. ఖరీఫ్ సీజన్‌లో పంటలను నెల ముందుస్తుగా సాగు చేయాలని వ్యవసాయ శాఖ సూచిస్తోంది. గతేదాది కంటే ఈసారి సాగు విస్తీర్ణం పెరగనుంది. వరి, పత్తి సాగు పెరుగుతున్నా.. వాణిజ్య పంటల సాగు మాత్రం పెరగట్లేదు.

నవతెలంగాణ-మెదక్ ప్రాంతీయ ప్రాంతీయ

సంగారెడ్డి జిల్లాలో వ్యవసాయ శాఖ ఖరీఫ్ ప్రణాళికల్ని సిద్ధం చేసింది. ఆయా మండలాల్లో నీటి లభ్యతను బట్టి పంటల సాగు విస్తీర్ణాన్ని అంచనా వేశారు. గతేడాదిలో సాగైన పంటలతో పాటు అదనంగా పంటలు సాగు పెరగనుంది. వ్యవసాయానికి ఉచిత విద్యుత్, సాగునీటి వనరులైన చెర్వులు నిండి ఉండడం, భూగర్భ జలాల సంవృద్ధిగా లభించడంతో పాటు వర్షాలు సాధారణం కంటే అధికంగా కురుస్తున్నందున సాగు విస్తీర్ణం పెరగనుంది. ప్రభుత్వ పరంగా రైతు బంధు, సబ్సిడీ విత్తనాలు, ఎరువుల సరఫరా వంటి అంశాలు కూడా సాగుకు అనుకూల పరిస్థితులున్నాయి.

సాగు ప్రణాళికలు ఇలా..

జిల్లాలో ఖరీఫ్ సీజన్‌లో 7,19,526 ఎకరాల్లో వివిధ రకాల పంటలు సాగు చేసే అవకాశముందని వ్యవసాయ శాఖ అంచనా వేసింది. ఇందులో వరి గతేడాదిలో 1,40,134 ఎకరాల్లో సాగైంది. ఈ సారి మాత్రం కాస్త తగ్గనుంది. జిల్లాలో వరి 1,38,380 ఎకరాల్లో మాత్రమే వరి సాగయ్యే అకాశముందని అధికారులు చెబుతున్నారు. ఖరీఫ్, యాసంగీ సీజన్‌లో వరి పైరుకు తీవ్ర నష్టం వాటిల్లింది. అందుకే కొందరు రైతులు వరి బదులు పప్పుదినుసులు సాగు చేసేందుకు మొగ్గు చూపుతున్నట్లు వ్యవసాయ శాఖ పేర్కొంటోంది. పత్తి మాత్రం గతేడాది కంటే పెరగనుంది. ప్రస్తుతం 3,50,935 ఎకరాల్లో సాగవ్వనుంది. గతేడాది 3,46,903 ఎకరాల్లోనే పత్తి సాగైంది. 4,032 ఎకరాల్లో అదనంగా పత్తి వేయనున్నారు. గత ఖరీఫ్‌లో 26,700 ఎకరాల్లో చెరకు సాగవ్వగా ఈ సీజన్‌లో మాత్రం 27,302 ఎకరాల్లో సాగవ్వనుంది. మొక్కజొన్న 16,501 ఎకరాల్లో వేయనున్నారు. కంది 83,790 ఎకరాల్లో పెసర 13,561 ఎకరాల్లో మినుము 6,275 ఎకరాల్లో సాగు చేయనున్నారు. మిగతా ఇతర పంటలు సాగు చేయనున్నారు.

ఎరువులు, విత్తనాలు

జిల్లాలో సాగు విస్తీర్ణం మేరకు విత్తనాలు, ఎరువుల్ని సరఫరా చేసేందుకు వ్యవసాయ శాఖ ప్రణాళికలు సిద్ధం చేసింది. ఇప్పటికే రైతులకు వివిధ రకాల విత్తనాల్ని సబ్సిడీపై సరఫరా చేస్తుంది. ఎరువుల్ని కూడా మార్క్‌ఫెడ్ ద్వారా బఫర్ స్టాక్ తెప్పించి నిల్వ ఉంచారు. పీఏసీఎస్‌ల ద్వారా రైతులకు అందజేయనున్నారు. ధాన్యం కొనుగోళ్లు ముగిసిన చోట ఇప్పటికే రైతులకు అందజేస్తున్నారు. జిల్లాలో 1,23,130 మెట్రిక్ టన్నుల ఎరువులు అవసరమని అంచనా వేశారు. డీఏపీ 15,977 కర మెట్రిక్ టన్నులు, యూరియా 41,722 మెట్రిక్ టన్నులు, కాంప్లెక్స్ ఎరువులు 36,646 మెట్రిక్ టన్నులు, ఎస్ఎస్‌పీ 9,132 మెట్రిక్ టన్నుల ఎరువులు వినియోగించనున్నారు. ఇందులో కొంత మేరకు స్టాక్ ఉంచారు. మార్క్‌ఫెడ్ వద్ద 9,373 మెట్రిక్ టన్నులుంచారు. ప్రయివేట్ డీలర్ల వద్ద 8,456 మెట్రిక్ టన్నులు, పీఏసీఎస్, డీసీఎంఎస్‌ల ద్వారా 3,008 మెట్రిక్ టన్నుల, కంపెనీల గోదాముల్లో 82 మెట్రిక్ టన్నుల చొప్పున ఎరువుల్ని నిల్వ ఉంచారు. పత్తి విత్తనాలు ఎకరాలకు 2 నుంచి మూడు ప్యాకెట్ల వరకు విత్తుతారు. రెండు ప్యాకెట్లు విత్తిన తర్వాత వర్షాభావ పరిస్థితి వల్ల మొలకలు సరిగ్గా రాకపోతే మళ్లీ విత్తనం వేస్తారు. అధిక వర్షాల వల్ల కూడా మొలకలు రాకపోయినా మళ్లీ నాటుకోవాలి. సగటున ఎకరాలకు రెండున్నర ప్యాకెట్ల చొప్పున జిల్లాలో పది లక్షల పత్తి విత్తన ప్యాకెట్ల వరకు వివిధ కంపెనీలు మార్కెట్‌లో అందుబాటులో ఉంచాయి.

ఖరీఫ్ సాగు ప్రణాళికలు సిద్ధం



ఖరీఫ్ పంటల సాగుకు సంబంధించి ప్రణాళికలు సిద్ధమయ్యాయి. జిల్లాలో వివిధ రకాల పంటలు సాగు చేసేందుకు రైతులు ఏర్పాట్లు చేసుకుంటున్నారు. జిల్లాలో సాగునీటి వనరులున్న ప్రాంతాల్లో వరి సాగు చేయనున్నారు. మెట్ట ప్రాంతాల్లో పత్తి, కంది, చెరకు, ఇతర పప్పు ధాన్యాలు సాగు చేయనున్నారు. ఇప్పటికే సాగు విస్తీర్ణం మేరకు విత్తనాలు, ఎరువుల్ని అందుబాటులో ఉన్నాయి. రైతులకు ఎరువులు, విత్తనాల సమస్య రాదు. పంటల సాగు కోసం అవసరమైన పంట రుణాల్ని కూడా రైతులకు ఇచ్చేందుకు బ్యాంకర్లకు టార్గెట్ ఫిక్స్ చేయబడింది. వర్షాలు పడే పరిస్థితులను బట్టి రైతులు పత్తి విత్తనాలు వేసుకోవాలి.

- నర్సింహారావు, జిల్లా వ్యవసాయ అధికారి

లారీల కోసం రైతుల ధర్నా



నవతెలంగాణ చిలిపిచెడ్

ఫైజాబాద్ గ్రామ రైతులు మండల కేంద్రం లోని తహసీల్దార్ కార్యాలయం ఎదుట వంట చేస్తూ నిరసన తెలిపారు. లారీలు నింపి వెంకట్రావుపేట్ రైస్ మిల్‌కు పంపిస్తే అక్కడ లారీలు ఖాళీ చేయకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. సమాచారం అందుకున్న ఎస్ఐ మహమ్మద్ గౌస్ అక్కడికి చేరుకుని రైతులను పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని రైతులు కోరారు. కార్యక్రమంలో రైతులు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రైతు సంక్షేమానికి కృషి



నవతెలంగాణ -గజ్వేల్

రైతు సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేస్తుందని గజ్వేల్ డివిజన్ ఆత్మ కమిటీ డైరెక్టర్ కూరాకుల సాయికుమార్ అన్నారు. సోమవారం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం వ్యవసాయ అధికారులు రైతులకు పంట సాగులపై అవగాహన కల్పిస్తున్నారని ఆయన అన్నారు. దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించుకుంటున్నామని ఆయన చెప్పారు. గతంలో ఏ ప్రభుత్వం కూడా రైతుల కోసం ఇన్ని సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టలేదని ఆయన అన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ కృషితో గజ్వేల్ నియోజకవర్గం తో పాటు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ అన్ని రంగాల్లో అభివృద్ధి చెందుతుందని ఆయన చెప్పారు. ఆత్మ కమిటీ ఆధ్వర్యంలో వచ్చే వర్షాకాలంలో రైతులు పండించే పంటలపై అవగాహన సదస్సు ఏర్పాటు చేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.

కేసీఆర్ దూర దృష్టితో విద్యుత్‌లో ప్రగతి



నవతెలంగాణ-జోగిపేట

సీఎం కేసీఆర్ దూరదష్టితో తెలంగాణ రాష్ట్రంలో విద్యుత్ ప్రగతిని సాధించారని సంగారెడ్డి జిల్లా జడ్పీ చైర్‌పర్సన్ మంజుశ్రీ జయపాల్ రెడ్డి అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం స్థానిక లక్ష్మీ నరసింహ ఫంక్షన్ హాల్లో నిర్వహించిన విద్యుత్ ప్రగతి సంబురాల్లో ఆమె ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. సీఎం కేసీఆర్ సారథ్యంలో తెలంగాణ రాష్ట్రం అభివద్ధి వైపు అడుగులు వేస్తున్నదన్నారు. రాష్ట్ర పథకాలు దేశానికే ఆదర్శంగా నిలుస్తున్నాయన్నారు. అనంతరం అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ.. తెలంగాణ రాకముందు కరెంటు కోసం అనేక ఇబ్బందులు పడేవారమని.. కానీ నేడు 24 గంటల ఉచిత విద్యుత్‌ను రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్నదన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో ఉచిత కరెంటు ఇచ్చిన దాఖలలు లేవన్నారు. పెద్ద పెద్ద పరిశ్రమలు తెలంగాణ వైపు మొగ్గు చూపుతున్నాయన్నారు. కాంగ్రెస్, బీజేపీ నాయకులు తెలంగాణకు ఏమి చేశారో చెప్పాలని ప్రశ్నించారు. తప్పుడు ప్రచారాలు చేస్తున్న ప్రతిపక్షాల నోళ్ళు మూయించాలన్నారు. ఈ కార్యక్రమంలో అందోల్ ఎంపీపీ జోగు బాలయ్య, వైస్ ఎంపీపీ పట్లోళ్ల మహేశ్వర్ రెడ్డి, సంగారెడ్డి కరెంటు ఎస్. ఏ. ఓ ప్రభు, డిఇ ఏ. శ్రీనివాస్, ఏడి టి. శ్రీనివాసరావు, నియోజకవర్గ స్పెషల్ ఆఫీసర్ ఎల్లయ్య, మండల స్పెషల్ ఆఫీసర్ గీత, ఎంపీడీవో సత్యనారాయణ, మున్సిపల్ చైర్మన్ మల్లయ్య, వైస్ చైర్మన్ ప్రవీణ్, మాజీ మార్కెట్ చైర్మన్ నారాయణ, మండల సర్పంచ్ల ఫోరమ్ అధ్యక్షులు ప్రవీణ్ రెడ్డి, మండల ఎంపీటీసీల పోరం అధ్యక్షులు కష్ణ గౌడ్, పట్టణ అధ్యక్షులు సార శ్రీధర్, ఆర్టిజన్ యూనియన్ నాయకులు ఏ. నాగరాజు, మాజీ కౌన్సిలర్ గోపాలరావు, బీఆర్ఎస్ నాయకులు వీ రప్ప, నరసింహారెడ్డి, వీరారెడ్డి, శ్రీనివాస్ యాదవ్, చాపల వెంకటేశం, బిర్లా శంకర్, మహేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజావాణి సమస్యలు పరిష్కరించాలి



నవ తెలంగాణ కొండపాక

ప్రజావాణి గొప్ప కార్యక్రమం అని అడిషనల్ కలెక్టర్ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు సోమవారం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని సమావేశ మందిరంలో జిల్లా అదనపు కలెక్టర్ ఆధ్వర్యంలో ప్రజావాణి కార్యక్రమ నిర్వహణ జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా నలుమూలల నుండి తమ సమస్యలు పరిష్కరించుకొవడానికి అర్జీదారులు ఈ ప్రజావాణి కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కి అర్జీ పెట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ మాట్లాడుతూ... ప్రజావాణి అనేది గొప్ప కార్యక్రమం. సామాన్యులకు అందుబాటులో ఉండి తమ సమస్యలను విన్నవించుకుని పరిష్కరించుకొవడానికి ఓక చక్కని వేదిక ఈ ప్రజావాణి. సమస్యలు పట్టుకుని ఎంతో నమ్మకం తో కార్యాలయం కి వచ్చిన ప్రతి ఒక్కరికీ న్యాయం చేసే విధంగా పని చేయ్యాలని జిల్లా అధికారులకు తెలిపారు. భూ సంబంధిత, రెండు పడక గదుల ఇళ్ళు, ఆసరా పింఛన్లు ఇతరత్రా మొత్తం కలిపి 57 దరఖాస్తులు వచ్చాయి. కార్యక్రమంలో జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అర్హులైన లబ్ధిదారులకు ఇండ్లు





రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు

నవతెలంగాణ -పాపన్నపేట

పైరవీకారులకు పని లేకుండా నిజమైన లబ్దిదారులకు ఇండ్లు అందిస్తున్నామని రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావు అన్నారు. ఈ నెలాఖరిలోగా ఇంటి జాగా ఉన్న వారికి గృహలక్ష్మి పథకం ద్వారా ఇల్లు కట్టుకొనేందుకు ఆర్థిక సాయం అందిస్తామన్నారు. డబ్బులు నేరుగా వారి బ్యాంకు ఖాతాలోనే జమ అవుతాయని తెలిపారు. తెలిపారు. సోమవారం మెదక్ జిల్లా పాపన్నపేట మండలంలోని రామతీర్థం గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను మంత్రి లబ్దిదారులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పాలంటే నీళ్ళ, కరెంట్, పెన్షన్ కష్టమని వివరించారు. ఢిల్లీ ప్రభుత్వం కొనకున్నా కేసీఆర్ ముందుండి ధాన్యం కొన్నాడన్నారు. మెదక్ నియోజకవర్గంలో వంద పడకల ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించామన్నారు. కంటి వెలుగు ద్వారా ప్రతి పల్లెకు వెళ్లి కంటి పరీక్షలు చేశామన్నారు. ఈ నెల 14 నుండి ప్రారంభించబోయే న్యూట్రిషన్ కిట్లు గర్భిణుల ఆరోగ్యం కోసం ఎంతగానో ఉపయోగపడుతాయని తెలిపారు. ఎమ్మెల్యే పద్మాదేవేందర్‌రెడ్డి మాట్లాడుతూ 2014 ముందు తర్వాత రాష్ట్ర అభివృద్ధి చూస్తే కేసీఆర్ పాలన అర్థమవుతుందని తెలిపారు. ఏన్కంపల్లి బ్రిడ్జి ఫార్మేషన్ రోడ్డు, రామతీర్థంలో మినీ ఫంక్షన్ హాల్ ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని మంత్రి హరీష్‌రావు దృష్టికి తీసుకెళ్లారు. మంత్రి స్పందిస్తూ వీటి ఏర్పాటుకు చర్యలు తీసుకుంటామన్నారు.

వివిధ అభివృద్ధి కార్యక్రమాలకు శ్రీకారం

అంతకు ముందు మంత్రి హరీష్ రావు పాపన్నపేటలో సీసీ రోడ్డు నిర్మాణానికి భూమి పూజ చేశారు. పశు వైద్యశాల, లింగయ్యపల్లిలో పంచాయతీ భవనాన్ని ప్రారంభించారు.

యాగశాల ప్రారంభం

ఏడుపాయలలో నూతనంగా నిర్మించిన యాగశాలను మంత్రి హరీష్ రావు మెదక్ నర్సాపూర్ ఎమ్మెల్యేలు పద్మాదేవేందర్ రెడ్డి, మదన్ రెడ్డితో కలిసి ప్రారంభించారు. ముందుగా ఏడుపాయలకు చేరుకున్న మంత్రి హరీష్ రావు ఎమ్మెల్యేలు వనదుర్గ భవాని మాతను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం నూతనంగా నిర్మించిన యాగశాలకు చేరుకుని వేద బ్రాహ్మణులు శాస్త్ర యుక్తంగా మంత్రోచ్చారణల మధ్య యాగశాల ప్రారంభోత్సవ కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా గణపతి హెూమం, దుర్గా హెూమములు నిర్వహించారు .సుమారు గంట పాటు ఎంతో వైభవంగ పూజా కార్యక్రమాలు, హెూమాలు నిర్వహించారు ఈ కార్యక్రమంలో ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, తో పాటు వివిధ శాఖల అధికారులతో పాటు పాపన్నపేట మండల సర్పంచ్ల ఫోరం అధ్యక్షుడు కుమ్మరి జగన్ ,పార్టీ మండల శాఖ అధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటరెడ్డి, రైతు సమితి అధ్యక్షులు గడీల శ్రీనివాస్ రెడ్డి, ఏడుపాయల మాజీ చైర్మన్ బాల గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు గురుమూర్తి గౌడ్, వెంకట్ రాములు లింగారెడ్డి, లక్ష్మీ ఆటో ని, స్రవంతి శ్రీనివాస్, పాపన్నపేట ఎంపీటీసీ ఆకుల శ్రీనివాస్, బిఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు రంగపేట శ్రీనివాస్, రామతీర్థం బాబా గౌడ్ దోమకొండ కిషన్ రెడ్డి పాల్గొన్నారు.

విద్యుత్ పోరాటం నుంచే తెలంగాణ ఉద్యమం

నవ తెలంగాణ మెదక్ టౌన్

మెదక్ జిల్లాలో తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాల సందర్భంగా విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యుత్ ప్రగతి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా రాష్ట్ర ఆర్థిక ఆరోగ్య శాఖ మంత్రి హరీష్ రావు హాజరయ్యారు. విద్యుత్ శాఖ రూపొందించిన తెలంగాణా సాధించిన విద్యుత్ ప్రగతి చిత్రాన్ని తిలకించారు. వివిధ రకాల వినియోగదారులతో విద్యుత్తు వినియోగం పై వారి అనుభవాలను మంత్రి అడిగి తెలుసుకున్నారు. విద్యుత్ రంగం సాధించిన ఎన్నో గొప్ప విజయాలు అనుభవాలు ఉన్నాయన్నారు. అన్ని రంగాలకు, అన్ని వర్గాలకు సంక్షేమాన్ని అభివృద్ధిని అందిస్తున్న ఏకైక ప్రభుత్వం మన కేసీఆర్ ప్రభుత్వమన్నారు. కేసీఆర్ కష్టపడి మెదడును కరిగిస్తే ఈరోజు 24 గంటల నాణ్యమైన కరెంటు ప్రజలకు ఇవ్వగలుగుతున్నారని తెలిపారు. బిసి ఉత్పత్తి కులాలకు లక్ష రూపాయల ఆర్థిక సహాయం త్వరలోనే తెలంగాణ ప్రభుత్వం అందించబోతుందన్నారు. కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ షేరి సుభాష్ రెడ్డి, కలెక్టర్ రాజర్షి షా, అధికారులు, ప్రజాప్రతినిధులు, విద్యుత్ ఉద్యోగులు, తదితరులు పాల్గొన్నారు.

ఆశాలకు ఎగ్జామ్ రద్దు చేయాలి

- ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలి
- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి





నవతెలంగాణ-సంగారెడ్డి

ఆశాలకు ఎగ్జామ్ రద్దు చేయాలని, వారికి ఫిక్స్‌డ్ వేతనం రూ.18 వేలు ఇవ్వాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం. యాదగిరి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఆశాల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సోమవారం సీఐటీయూ ఆధ్వర్యంలో ఇంద్ర కాలనీ సెంటర్, మార్క్సనగర్ సెంటర్ దగ్గర ఆందోళన నిర్వహించారు. అనంతరం మెడికల్ ఆఫీసర్లకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఎం.యాదగిరి మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఆశా వర్కర్లు ప్రతీ ఇంటి ఇంటికి తిరుగుతూ ప్రజలకు సకాలంలో మందులు అందిస్తున్నారన్నారు. ఆశాలకు ప్రారంభం నుంచి నేటి వరకు ప్రభుత్వం నిర్వహించిన అన్ని ట్రెయినింగ్‌లు పూర్తి చేశారన్నారు. రికార్డులు రాయడం, టెస్టు చేయడం, ఆన్లైన్ పనులు చేస్తూన్నారన్నారు.కరోనా మహమ్మారిని తరిమికొట్టడంలో ప్రాణాలకు తెగించి పని చేశారని గుర్తు చేశారు. అలాంటిది వారికి పరీక్ష పెట్టి.. ఉత్తీర్ణత సాధిస్తేనే సర్టిఫికేట్ ఇస్తామని ప్రభుత్వం చెప్పడం సరికాదన్నారు. ఆశాలకు నష్టం కల్గించే ఈ నిర్ణయన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. వారికి కనీస వేతనం రూ.18000 ఇవ్వాలన్నారు. రాష్టం ఏర్పడి 9ఏండ్లు గడిచినా.. ఆశల సమస్యలు పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. ఆశాలకు పెట్టె ఎక్జామ్ ను రద్దు చేయాలని.. లేని యెడల రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళన, పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఆశ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షురాలు, వరలక్ష్మి నాయకురాలు, వీరమని శారద, సునీత, షహని అరుణ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ దుబ్బాక రూరల్

ఆశ వర్కర్లకు పెడుతున్న ఎగ్జామ్ రద్దు చేయాలని సీఐటీయూ దుబ్బాక టౌన్ కన్వీనర్ కొంపెల్లి భాస్కర్ డిమాండ్ చేశారు. సిద్దిపేట జిల్లా దుబ్బాక మండలం సోమవారం రామక్కపేట పీహెచ్సిలో సీఐటీయూ ఆధ్వర్యంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా కొంపల్లి భాస్కర్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో ఆశా వర్కర్లు గత 32 సంవత్సరాల నుండి పనిచేస్తున్నారని ప్రారంభం నుండి ఇప్పటివరకు ప్రభుత్వం నిర్వహించిన అనేక ట్రెనింగ్లు పొందారన్నారు. ఇంత సీనియారిటీ ఉన్న ఆశా వర్కర్లను కొత్తగా ఎగ్జామ్ నిర్వహిస్తామని, ఎగ్జామ్‌లో ఉత్తీర్ణత సాదిస్తేనే ఆశా వర్కర్స్ సర్టిఫికెట్ ఇస్తామని, ఫెయిల్ అయితే ఆశాలను విధుల నుండి తొలగిస్తామని ప్రభుత్వం చెప్పడం అన్యాయమన్నారు. ఇది ఆశాలను కించపరచడంతో పాటు ఆశాల సీనియారిటీని తగ్గించి, ఉద్యోగ భద్రత లేకుండా చేయడం తప్ప మరొకటి కాదని ఈ నిర్ణయాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు.రిజిస్టర్స్ రాయడం, సర్వేలు చేయడం, ఆన్లైన్ పని చేయడం, బిపి, షుగర్స్, థైరాయిడ్ తదితర అన్నిరకాల జబ్బులను గుర్తిస్తు ప్రభుత్వం సప్లై చేస్తున్న మందులను ప్రజలకు అందజేస్తున్నా కనీస వేతనాలు అమలు చేయకుండా ఆశాలను మాసం చేస్తుందన్నారు. డబ్ల్యుహెచ్ఓ ప్రపంచ ఆరోగ్య సంస్థ హెల్త్ గ్లోబల్ లీడర్స్ అని ఆశా వర్కర్లకు అవార్డును ఇచ్చారని తెలిపారు. పారితోషికాలు లేని అనేక పనులను ప్రభుత్వం ఆశాలతో చేయిస్తున్నదని ప్రతిరోజు ఉదయం 9 నుండి సాయంత్రం 5 గంటల వరకు సబ్ సెంటర్స్, బస్తీ దవాఖానాల్లో పని చేయాలని ఆశాలకు ప్రభుత్వం చెప్తున్నది. ఇంత పని చేస్తున్న ఆశాలకు కేవలం రూ.9,750 పారితోషికాలు మాత్రమే ప్రభుత్వం చెల్లించడం అన్యాయం అన్నారు. మరొకవైపు నిత్యావసర వస్తువుల ధరలకు అనుగుణంగా ఆశాల పారితోషికాలను రూ.18 వేలకు పెంచి ఫిక్సిడ్ వేతనం నిర్ణయించాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఆషా వర్కర్స్ మంజుల,శ్యామల, భారతీ, సుజాత, దేవలక్ష్మి, వసంత, సుమమలత, కనకవ్వ, జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

బడి ఈడు పిల్లలను ప్రభుత్వ బడిలో చేర్పించాలి





నవతెలంగాణ-చేర్యాల

బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పిల్లల తల్లిదండ్రులను మండల విద్యాశాఖ అధికారి మొగుళ్ళ నరసింహారెడ్డి, సర్పంచ్ పెడతల ఎల్లారెడ్డి కోరారు. చేర్యాల మండలం ముస్త్యాల గ్రామంలోని ప్రాథమిక, జెడ్పి హెచ్ఎస్ ఉన్నత పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు సోమవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలోని బడి ఈడు పిల్లలందరినీ ప్రభుత్వ పాఠశాలలో చేర్పించాలని, ప్రభుత్వం చేపట్టిన మన ఊరు మనబడి కార్యక్రమంలో ఈ పాఠశాలలు ఎంపికై అన్ని వసతులతో పాటు ఈ విద్యా సంవత్సరం నుండి డిజిటల్ తరగతులు ప్రారంభం కావడం జరుగుతుందని, ఈ యొక్క అవకాశాన్ని గ్రామంలోని విద్యార్థిని విద్యార్థులు అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అనుభవజ్ఞులైన ఉపాధ్యాయుల చేత ప్రభుత్వ పాఠశాలల్లో విద్యాబోధన జరుగుతుందని అందువల్ల పిల్లలకు నాణ్యమైన విద్య అందుతుందని తెలిపారు. కార్యక్రమంలో ఎస్ ఎం సీ చైర్మన్ చింతల విజయ్ కుమార్, ఉన్నత,ప్రాథమిక పాఠశాలల ప్రధానోపాధ్యాయులు కే. శ్రీనివాసరెడ్డి, టి. రాజమల్లయ్య, ఉపాధ్యాయులు కే. రామ్‌రెడ్డి, జి.నరసింహులు, శశిధర్, కె.రాజిరెడ్డి, ఎం.వెంకటేశ్వర్లు ,రాజయ్య, మేరి సుజాత, డాక్టర్ శ్రీనివాస్ ,మోహినీ బాయి ,చలం శ్రీనివాస్, అంగన్వాడి కార్యకర్తలు పాల్గొన్నారు.

నవ తెలంగాణ- దౌల్తాబాద్

ఐసిడిఎస్ దుబ్బాక ప్రాజెక్టు పరిధిలోని మండల కేంద్రమైన దౌల్తాబాద్‌లో బడిబాట కార్యక్రమాన్ని స్థానిక ఎంపీటీసీ ఆది వనిత సోమవారం ప్రారంభించారు. అనంతరం అంగన్వాడి సేవలను ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ అంగన్వాడి పాఠశాల ద్వారా అనేక ఉచిత కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని అన్నారు. అందులో భాగంగా గర్భవతులకు, బాలింతలకు, కిషోర్ బాలికలను ప్రత్యేక శిక్షణలో ఐసిడిఎస్ ఏర్పాటుచేసి ఉచితంగా ఆహార పదార్థాలను అందజేయడం జరుగుతుందని ఆమె సూచించారు. ఆహార లోపం ఉన్నవారిని గుర్తించి అంగన్వాడి వైద్య పరీక్షలను చేయించి మరణాల రేటును తగ్గించడంలో అంగన్వాడి కీలక పాత్ర పోషిస్తుందని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి ఉపాధ్యాయురాలు గిరిజ ,ప్రతిభ, సరోజ, రాధిక పాల్గొన్నారు.

పని ప్రదేశంలో సౌకర్యాలు కల్పించాలి

తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, భారతీయ కేత్ మజ్దూర్ యూనియన్ సంగారెడ్డి జిల్లా కమిటీల డిమాండ్

నవతెలంగాణ-సంగారెడ్డి



ఉపాధి హామీ కూలీలకు పని ప్రదేశాల్లో కనీస సౌకర్యాలను కల్పించాలని డిమాండ్ చేస్తూ వ్యవసాయ కార్మిక సంఘం, భారతీయ కేత్ మజ్దూర్ యూనియన్ సంగారెడ్డి జిల్లా కమిటీల ఆధ్వర్యంలో సోమవారం కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం నర్సిములు, బికేయంయు జిల్లా కార్యదర్శి తాజుద్దీన్‌లు మాట్లాడుతూ.. జాతీయ గ్రామీణ ఉపాధి హామీ చట్టంను సక్రమంగా అమలు చేయడంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సవతి తల్లి ప్రేమను చూపిస్తున్నాయని ఆరోపించారు. నూటికి 90 శాతంగా ఉన్న పేదలు, కూలీలకు ఉపయోగపడే ఈ పనిని.. కూలీల నుంచి దూరం చేయడానికే సమయానికి డబ్బులు ఇవ్వడం లేదన్నారు. పని ప్రదేశంలో కనీస సౌకర్యాలైన మంచినీళ్లు, టెంట్లు, మెడికల్ కిట్లు, ఓఆర్ఎస్ ప్యాకెట్లు సరఫరా చేయడం లేదన్నారు. ప్రతికూలికి పనిముట్లు గడ్డపార, పారా, గొడ్డలి, కొడవలి, తట్ట ఇవ్వడం లేదన్నారు. ఉపాధి హామీకి ప్రతి సంవత్సరం బడ్జెట్లో కేటాయింపులు తగ్గిస్తున్నారని.. సంవత్సరంలో 2 లక్షల కోట్ల రూపాయలు బడ్జెట్ ఉంటే తప్పా కూలీలకు సరైన కూలీ రాదన్నారు. కానీ ప్రభుత్వాలు రూ.60 వేల కోట్లు మాత్రమే కేటాయించారని, ఉపాధి హామీని నిర్వీర్యానికి కేంద్ర ప్రభుత్వం కుట్రలు పన్నుతున్నదన్నారు. ఈ కుట్రలను కూలీల తరపున అన్ని రాజకీయ పార్టీలు, ప్రజా సంఘాలు, మేధావులు తిప్పి కొట్టాలని ఉమ్మడి తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘాల సంగారెడ్డి జిల్లా కమిటీలు పిలుపునిచ్చాయి. ఉపాధి హామీ రక్షించబడాలని, పని ప్రదేశంలో కనీస సౌకర్యాన్ని అమలు చేయాలని, ప్రతి వారానికోసారి కూలీ డబ్బులు ఇవ్వాలని లేనియెడల రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున ఉద్యమాలు చేపడతామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఈ నిరసనలో శేఖర్, నరసింహులు,రాజు గౌడ్, పుష్పమ్మ, అంజమ్మ సాధకాలి, శంకరమ్మ, బసవయ్య, శంకరయ్య, సునీత, మల్లేశం, మాన్సింగ్, తదితర కూలీలు పాల్గొన్నారు.

సమ్మెలో రేషన్ డీలర్లు.. ఇబ్బందుల్లో సామాన్యులు

- గౌరవ వేతనం ప్రకటించాలని రేషన్ డీలర్ల డిమాండ్

నవ తెలంగాణ - సిద్దిపేట

రేషన్ డీలర్లకు కనీస గౌరవ వేతనం రూ.30 వేలు, పట్టణ ప్రాంతంలోని రేషన్ డీలర్లకు రూ.35 వేల నుండి రూ.40 వేల చెల్లించాలని కోరుతూ జిల్లా వ్యాప్తంగా రేషన్ డీలర్లు సమ్మె ప్రకటించి, షాపులను బంద్ చేశారు. ప్రభుత్వం, సంబంధిత మంత్రి, అధికారులకు సమస్యలు పరిష్కరించాలని విన్నవించినా ఫలితం లేదని, సమ్మెకు దిగుతున్నామని రేషన్ డీలర్ల జేఏసీ ప్రకటించింది. ప్రతినెలా ఐదో తేదీ నుండి తెరుచుకోవాల్సిన రేషన్ షాపులు జిల్లా వ్యాప్తంగా తెరుచుకోకపోవడంతో బియ్యం తీసుకువెళ్లే సామాన్య జనులు ఇబ్బంది పడుతున్నారు. దశాబ్ది ఉత్సవాలలో అధికారులు, ప్రజాప్రతినిధులు ఉండడంతో రేషన్ షాపులు ఎప్పుడు ప్రారంభమవుతాయని సామాన్య ప్రజలు వేచి చూస్తున్నారు.

684 రేషన్ షాపుల మూసివేత

సిద్దిపేట జిల్లాలో హుస్నాబాద్ డివిజన్లోని కొన్ని మండలాలను మినహాయించి 684 రేషన్ షాపులు ఉన్నాయి. 2,87,841 రేషన్ కార్డులు ఉండగా 69.225 మెట్రిక్ టన్నుల బియ్యాన్ని ప్రతినెలా రేషన్ షాపుల ద్వారా బీద ప్రజలకు పంపిణీ చేస్తున్నారు. తమ సమస్యల పరిష్కారం కోసం రేషన్ డీలర్లు సమ్మెకు వెళ్లడంతో జిల్లా వ్యాప్తంగా షాపులు తెచ్చుకోకపోవడంతో బియ్యం పంపిణీ ప్రారంభం కాలేదు.

సమస్యలు పరిష్కరించండి

రేషన్ డీలర్లు తమ న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని 22 మేన ప్రభుత్వ పౌరసరపాల శాఖ మంత్రికి, అధికారులకు వినతిపత్రం అందజేశారు. సమస్యలు పరిష్కారం కాకపోతే సమ్మెకు దిగుతామని వినతిపత్రంలో తెలిపారు. అయినప్పటికీ ప్రభుత్వం, అధికారులు జరిపిన చర్చల్లో ఫలితం రాకపోవడంతో డీలర్లు సమ్మెకు దిగారు.

- రేషన్ డీలర్లకు కనీస గౌరవ వేతనం రూ.30 వేలు, పట్టణ ప్రాంతంలోని రేషన్ డీలర్లకు రూ.35 వేల నుండి రూ.40 వేల చెల్లించాలి
- రూ.10 లక్షల ఇన్సూరెన్స్ అమలు చేయాలి
- దిగుమతి హమాలీ కూలి ప్రభుత్వమే భరించాలి
- శాశ్వత ఆథరైజేషన్ ఇవ్వాలి
- ఉచిత బియ్యం పంపిణీ సందర్భంగా కోల్పోయిన 98 మంది డీలర్లకు ఎటువంటి నియమ నిబంధన లేకుండా డీలర్షిప్ ఇవ్వాలి
- కారుణ్య నియామకాలు 50 సంవత్సరాలకు పెంచాలి
- ఇతర నిత్యవసర సరుకులు పంపిణీ చేయాలి
- చనిపోయిన డీలర్ కి దహన సంస్కారాలకు రూ.50 వేల ఇవ్వాలి
- ఒక క్వింటాల్ కు ఒక శాతం తరుగు ఇవ్వాలి, ప్రతినెల ఈపాస్ మెషిన్ లో నుండి తొలగించాలి
- కార్పొరేషన్ వద్ద ఉన్న డబ్బులను రేషన్ డీలర్లకు రుణం రూపంలో అవసరాన్ని బట్టి అందించాలి

సుందరమ్మ తల్లి జాతర ఉత్సవాల్లో పాల్గొన్న సునీత లక్ష్మారెడ్డి

నవతెలంగాణ-హత్నూర



మండల కేంద్రమైన హత్నూరలో ఏరువాక పౌర్ణమి సందర్భంగా సుందరమ్మ తల్లి జాతర మహోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈ ఉత్సవానికి మహిళా కమిషన్ చైర్‌పర్సన్ సునీతారెడ్డి సోమవారం హాజరై ప్రత్యేక పూజలు చేపట్టారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడ్డాక దేవాలయాలకు సీఎం కేసీఆర్ అనేక నిధులు కేటాయిస్తున్నారన్నారు. సుందరమ్మ తల్లి దీవెనలతో తెలంగాణ రాష్ట్రం పాడిపంట పిల్లాపాపలతో సుభిక్షంగా ఉండాలని ఆమె సుందరమ్మ తల్లిని వేడుకున్నారు. అనంతరం గ్రామ సర్పంచ్ వీరస్వామి గౌడ్ ఆధ్వర్యంలో శాలువాతో ఘనంగా సన్మానం చేశారు ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ ఆంజనేయులు, ఎంపీపీ వావిలాల నర్సింలు, పార్టీ మండలాధ్యక్షులు శ్రీనివాస్ రెడ్డి, మాజీ సర్పంచ్ కిష్టయ్య, ఉపసర్పంచ్ సత్యవతి పెంకటేష్, గ్రామ యువకులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

కవి సమ్మేళనానికి కవితల ఆహ్వానం

నవతెలంగాణ-సంగారెడ్డి

రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా ఈనెల 11న తెలంగాణ సాహిత్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా కేంద్రంలోని కలెక్టరేట్ ఆడిటోరియంలో నిర్వహించనున్న కవి సమ్మేళనంలో పాల్గొనుటకు జిల్లాలోని కవులను ఆహ్వాని స్తున్నట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సోమవారం ఓ ప్రకట నలో తెలిపారు. ఆసక్తిగల కవులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, సామాన్య ప్రజల నుండి తమ స్వీయ కవితలను ఉత్తమ కవితల ఎంపిక కోసం ఆహ్వానిస్తున్నట్టు చెప్పారు. తెలంగాణ అస్తిత్వం, తెలంగాణ ప్రభుత్వం సాధించిన ప్రగతి పై కవితలు ఉండాలన్నారు. కవితలు తెలుగు ,హిందీ ,ఉర్దూ భాషలలో ఉండవచ్చున్నారు. అట్టి కవితలు ఏ పత్రికలో గాని ఇతరత్రా మాధ్యమాల్లో గాని ప్రచురించబడలేదని, కాపీ చేసినవి కాదని, తమ స్వీయ కవితలని ధ్రువీకరించాలని పేర్కొన్నారు.ఆసక్తి గల కవులు, సాహిత్య అభిమానులు కవి సమ్మేళనంలో పాల్గొనుటకు తమ కవితలను ఈనెల 8వ తేదీ లోపు 15 వరుసలకు మించకుండా కవితలు రాసి, వ్యక్తిగత వివరాలను తెలియజేస్తూ జిల్లా విద్యాధికారి కార్యాలయంలో సమర్పించి, పేరు నమోదు చేసుకోవాలని సూచించారు. వివరాలకు జిల్లా సైన్స్ అధికారిని ఫోన్ నెంబర్ 9963423691లో సంప్రదించాలని సూచించారు.

షన్వితారెడ్డి ఘన సన్మానం

నవతెలంగాణ-పటాన్‌చెరు



తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను ప్రపంచ వేదికపై షన్వితారెడ్డి ఇనుమడింప చేయటం రాష్ట్రానికే గర్వకారణమని పటాన్‌చెరు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి షన్వితారెడ్డిని అభినందించారు. ఇటీవల ఉగాండా దేశంలోని కంపాలలో జరిగిన వరల్డ్ టెన్నిస్ టూర్ (ఐటీఎఫ్) జూనియర్ సర్క్యూట్ (జే30) అండర్ 18 డబుల్స్ విభాగంలో విజేతగా, సింగిల్స్ విభాగంలో రన్నర్‌గా నిలిచిన నూకల షన్వితారెడ్డిని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అభినంది ంచారు. సోమవారం పటాన్ చెరు పట్టణంలోని తన నివాసంలో షన్వితా రెడ్డికి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను ప్రపంచ వేదికపై ఇనుమడింపచేయడం గర్వకారణమన్నారు. భవిష్యత్తులోనూ ఇదే స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని సూచించారు. ఈ కార్యక్రమంలో షన్విత రెడ్డి తండ్రి పటాన్ చెరు సిఐ నూకల వేణుగోపాల్ రెడ్డి పాల్గొన్నారు.

మాజీ సర్పంచ్‌కు ఎమ్మెల్యే పరామర్శ



నవతెలంగాణ-న్యాల్‌కల్

మండలంలోని హద్నూర్ మాజీ సర్పంచ్ విజయ పాటిల్ కొన్ని నెలల క్రితం పక్షవాతానికి గురై.. హైదరాబాద్ చికిత్స పొంది ఇంటికి వచ్చారు. విషయం తెల్సుకున్న ఎమ్మెల్యే కె.మాణిక్‌రావు హద్నూర్‌లోని విజయ్ పాటిల్ ఇంటికి వచ్చి పరామర్శించారు. ఆయన ఆరోగ్య పరిస్థితులు అడిగి తెల్సుకున్నారు. ఎల్లవేళలా అండగా ఉంటానని ధైర్యం చెప్పారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు రవీందర్, అడ్వకేట్ పాండురంగారెడ్డి, సర్పంచ్ డప్పుర్ రవికుమార్, సొసైటీ డైరెక్టర్ ప్రవీణ్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్, రాజు పటేల్ తదితరులు ఉన్నారు.

విద్యారంగ సమస్యలను పరిష్కరించాలి

నవతెలంగాణ-సంగారెడ్డి



జిల్లాలో నెలకొన్న ఉపాధ్యాయ విద్యారంగ సమస్యలు వెంటనే పరిష్కారం చేయాలని జిల్లా విద్యాశాఖ అధికారి ఎస్. వెంకటేశ్వర్లుకు తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం (తపస్) సంగారెడ్డి జిల్లా శాఖ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్ష కార్యదర్శులు దత్తాత్రి, అడివప్ప మాట్లా డుతూ.. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు నోట్ బుక్స్ ఏకరూప దుస్తులు అందజేయాలన్నారు. జిల్లాలో చాలా పాఠశాలల్లో ఉపాధ్యాయుల కొరత ఉందని.. విద్యావాలంటీర్‌లను నియమించాలన్నారు. 2017 టిఆర్టి ఉపాధ్యాయులకు సర్వీస్ క్రమబద్ధీకరణ ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. 2022 వేసవి సెలవుల్లో పాఠశాలలో ఎస్ఎస్‌సి విధులు నిర్వహించిన ప్రధానోపాధ్యాయులకు ఈయల్స్ ఉత్తర్వులు ఇవ్వాలన్నారు. మెడికల్ రియెంబర్స్ మెంట్ బిల్లుల మంజూరులో జాప్యం లేకుండా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సహకోశాధికారి భాస్కర్ దేశ్, జిల్లా బాధ్యులు రాములు, సంగమేష్ పాల్గొన్నారు.

ఈనెల 10న జాతీయ లోక్ అదాలత్



నవతెలంగాణ-సంగారెడ్డి

జాతీయ న్యాయ సేవాధికారి సంస్థ, రాష్ట్ర న్యాయ సేవధికారి సంస్థ ఉత్తర్వుల మేరకు ఈనెల 10 న దేశవ్యాప్తంగా జాతీయ లోక్ అదాలత్ నిర్వహిస్తున్నట్టు జిల్లా న్యాయ సేవధికారి సంస్థ చైర్మెన్, జిల్లా ప్రధాన న్యాయమూర్తి ఎం. శశిధర్ రెడ్డి తెలిపారు. అందులో భాగంగా సంగారెడ్డి జిల్లా వ్యాప్తంగా ఈ జాతీయ లోకాదాలత్ నిర్వహించేందుకు సోమవారం సంగారెడ్డి జిల్లా కోర్ట్ ఆవరణలో గల బార్ రూమ్లో బార్ అసోసియేషన్ అడ్వకేట్లతో సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సమన్వయంలో జడ్జి మాట్లాడుతూ అన్ని రకాల సివిల్, క్రిమినల్, మోటార్, వెహికల్ ఇన్సూరెన్స్, లిటిగేషన్స్ కేసులను ఈ లోకదాలత్ ద్వారా పరిష్కరించుకోవాలని అడ్వకేట్‌లకు సూచించారు. ఈ సమావేశంలో రెండో అదనపు జిల్లా జడ్జ్ కృష్ణార్జున, అదనపు జడ్జీ సునీత రవీందర్ రెడ్డి, నాలుగో అదనపు జిల్లా జడ్జ్ ఎం. లావణ్య, జిల్లా న్యాయ సేవాధికారి సంస్థ కార్యదర్శి జే. హనుమంతరావు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు విష్ణువర్ధన్ రెడ్డి న్యాయవాదులు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి ఎమ్మెల్యే సహకారం

నవతెలంగాణ-పటాన్‌చెరు



పటాన్‌చెరు నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి సంపూర్ణ సహకారం అందిస్తున్నారని మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ అన్నారు. పటాన్‌చెరు డివిజన్ పరిధిలోని బండ్లగూడలో ఈ నెల 12, 13, 14 తేదీల్లో నిర్వహించ తలపెట్టిన శ్రీశ్రీశ్రీ పోచమ్మ తల్లి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమ ఆహ్వాన పత్రికను అర్చకులు నరసింహ చారి ఆధ్వర్యంలో సోమవారం ఆలయ ఆవరణలో నిర్ణయించారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ యాదగిరి యాదవ్ మాట్లాడుతూ.. ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి సహాయ సహకారాలతో ఆలయాన్ని పునర్నిర్మిస్తు న్నామన్నారు.విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమానికి ప్రజలు భారీ సంఖ్యలో హాజరవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడెం మధుసూదన్ రెడ్డి, నాయకులు చంద్రశేఖర్, బాగయ్య, మల్లేష్, దశరథ్, ప్రభాకర్, సురేష్, సురేష్ రెడ్డి, భరత్, ఏల్లేష్, కృష్ణ, అస్మా బేగం, పద్మ మేరీ, లక్ష్మి, సంగీత, పద్మ ఘోరీ, తదితరులు పాల్గొన్నారు.

రేపు సంగారెడ్డిలో జాబ్ మేళా

నవతెలంగాణ-సంగారెడ్డి

జిల్లా ఉపాధి కార్యాలయ ఆధ్వర్యంలో రేపు(బుధవారం) జాబ్‌మేళ నిర్వహిస్తున్నట్టు జిల్లా ఉపాధి అధికారి ఎ.వందన ఒక ప్రకటనలో తెలిపారు. లక్ష్మి మార్కెటింగ్ కంపెనీలో మొత్తం 10 ఖాళీలకు ఈ మేళా నిర్వహిస్తున్నారన్నారు. ఇంటర్ పాస్ అయి.. 25 ఏండ్ల వయస్సున్న వారు అర్హులనన్నారు. ఎంపికైన వారికి రూ.10,000 వేతనం ఉంటుందన్నారు. ఆసక్తి గల అభ్యర్థులు రేపు ఉదయం 11.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు సంగారెడ్డిలోని పాత వెలుగు ఆఫీస్ పక్కన గల జిల్లా ఉపాధి కార్యాలయ ప్రాంగణానికి హాజరు కావాలన్నారు. మరిన్ని వివరాలకు 08455-271010ను సంప్రదించాలన్నారు.

పెద్దమ్మగూడెంలో కేఎస్‌జి పూజలు



నవతెలంగాణ-జిన్నారం

మండలంలోని పెద్దమ్మగూడెం గ్రామంలో జరుగుతున్న నవగ్రహ, బొడ్రాయి, లింగమయ్య, ఉరడమ్మ, గాలి పోచమ్మ, ప్రతిష్ఠాపన మహోత్సవంలో పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కాట శ్రీనివాస్ గౌడ్, జిన్నారం మండలం పరిషత్తు ఉపాధ్యక్షులు గంగు రమేష్ ,సోలక్‌పల్లి సర్పంచ్ దాసరి శ్రీకాంత్ రెడ్డి, జిన్నారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు వడ్డే కృష్ణ బృందం పాల్గొని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ శ్రీకాంత్ రెడ్డి, మండల్ ప్రెసిడెంట్ వడ్డె క్రిష్ణ, వైస్ ఎంపీపీ గంగు రమేష్, వైస్ ప్రెసిడెంట్ రాజు గౌడ్,రాజు గోపాల్ రెడ్డి,జనరల్ సెక్రటరీ సత్యనారాయణ, పెద్దమ్మగూడెం గ్రామస్థులు రాములు,యాదయ్య శ్రీనివాస్ యాదవ్,సాయి కుమార్, అశోక్, శివ, నర్సింలు, వంశీ, శంకరయ్య, నరేందర్, యాదవ్ సంఘం సభ్యులు పాల్గొన్నారు.

కొనసాగుతున్న బడిబాట..

నవతెలంగాణ-న్యాల్‌కల్



మండలంలోని చాల్కి ప్రభుత్వ ఉన్నత పాఠశాల పరిధిలో గల రత్నపూర్ గ్రామంలో పాఠశాల హెచ్ఎం మీనా ఆధ్వర్యంలో సోమవారం బడిబాట కార్యక్రమం నిర్వహించారు. ఇంటింటికి తిరుగుతూ.. ప్రభుత్వ పాఠశాలలోని మంచి బోధన ఉంటుందని విద్యార్థులకు, వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించారు.

కొత్త ఓటర్ నమోదుకు అవకాశం

- అక్టోబర్ 01 నాటికి 18 ఏండ్లు నిండిన వారికి ఓటు హక్కు కల్పించాలి
- ఓటరు జాబితా సవరణ పకడ్బందీగా నిర్వహించాలి
- బూత్ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో ఇంటింటి సర్వే నిర్వహించాలి
- జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్

నవతెలంగాణ-సంగారెడ్డి



ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని ఎలాంటి పొరపాట్లు లేకుండా పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సంబంధిత అధికారులకు ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి కలెక్టర్ శరత్ తహసిల్దార్లు, రెవిన్యూ డివిజనల్ అధికారులతో ఓటరు జాబితా సవరణ, ఫారం 6,7,మరియు 8 ల పరిష్కార పురోగతి, తదితర అంశాలపై సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, ఓటరు జాబితా సవరణ కార్యక్రమాన్ని అధికారులు సమన్వయంతో ఎలాంటి పొరపాట్లు లేకుండా త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. జిల్లాలో అక్టోబర్ ఒకటి నాటికి 18 ఏండ్లు నిండే వారందరూ తమ వివరాలు నమోదు చేసుకునే విధంగా అవగాహన కల్పించి, అర్హులైన వారి నుండి దరఖాస్తులు స్వీకరించాలన్నారు.బూత్ స్థాయి అధికారులు ఈ నెల 15 లోగా ఇంటింటి సర్వే పూర్తి చేయాలని స్పష్టం చేసారు. అక్టోబర్ ఒకటి నాటికి 18 ఏండ్లు నిండే ఓటర్ల వివరాలను బిఎల్‌ఓలు సేకరించాలన్నారు. జనవరి 01, 2022 నుండి జనవరి01,2023 వరకు వివిధ కారణాలతో తొలగించిన ఓటరు జాబితా మరో మారు పరిశీలించాలన్నారు. ఫారం 6,7,8 లకు సంబంధించి అప్లికేషన్ పై దరఖాస్తు దారు సంతకం ఉండాలన్నారు. ఫారం 6 ఓటరు దరఖాస్తు సంబంధించి పుట్టిన తేదీ రుజువులు ఉండాలని, అదేవిధంగా ఫారం 7కు సంబంధించి చనిపోయిన ఓటరు విషయంలో ఖచ్చితంగా మరణ ధ్రువీకరణ పత్రం ఉండాలని, అదేవిధంగా షిఫ్ట్ కింద దరఖాస్తు వస్తే దాన్ని రిజెక్ట్ చేసినట్లయితే ఆ పేరును ఏఎస్‌డి జాబితాలో చేర్చాలని సూచించారు. రిపీటెడ్ పేర్లు వచ్చినా, వాటిని ఏఎస్‌డి జాబితాలో రాయాలన్నారు. ఫారం - 8లో కరెక్షన్స్ కు సంబంధించి పూర్తిస్థాయి ఎంక్వయిరీ చేసి మార్పులు చేర్పులు చేపట్టాలన్నారు. ప్రతి దానికి మాన్యువల్ అప్లికేషన్ ఉండాలని, దరఖాస్తుదారు సంతకం కూడా ఉండాలన్నారు. బి ఎల్ వో సూపర్వైజర్లు ప్రాపర్ గా కనీసం 10 శాతం రాండంగా చెక్ చేయాలని ఆదేశించారు. జూన్ 24 నుండి 30 లోపు పోలింగ్ కేంద్రాల రేషనలైజేషన్ చేయాల్సి ఉన్నందున 1500 ఓటర్లు దాటిన పోలింగ్ కేంద్రాల ను పరిశీలించి, అవసరమైన కొత్త పోలింగ్ కేంద్రాలను ప్రతిపాదించాలని సూచించారు. ఓకే లొకేషన్ లో 4 కన్న ఎక్కువ పోలింగ్ కేంద్రాలు ఉన్నటువంటి వివరాలను సేకరించాలని సూచించారు.

ఓటరు జాబితా పై వచ్చిన అభ్యంతరాలు, నూతన ఓటరు నమోదు దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ చేసి, పరిష్కరించాలన్నారు. మరణించిన ఓటర్లు, గ్రామం వదిలి వెళ్లిపోయిన వారు, ఒకే ఓటరు రెండుసార్లు వచ్చిన వారి పేర్లను గుర్తించి నిబంధనల మేరకు నోటీసులు జారీ చేసి వివరాలు తొలగించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఎలాంటి పొరపాట్లు లేని స్పష్టమైన ఓటరు జాబితా తయారు చేయాలన్నారు. ఒకే ఇంట్లో ఉన్న ఓటర్లందరికి ఒకే పోలింగ్ కేంద్రం పరిధి ఓటరు జాబితాలో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. ఓటరు జాబితా నుంచి పేరు తొలగించే సమయంలో నిర్దిష్ట నిబంధనలను తూచ తప్పకుండా పాటించాలని కలెక్టర్ తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో అదనపు కలెక్టర్ వీరారెడ్డి, డిఆర్‌ఓ నగేష్, ఆర్డీవోలు రవీందర్ రెడ్డి, అంబాదాస్, తాసిల్దారులు, కలెక్టరే ట్ ఏవో, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ఆంటోనీ, తదితరులు పాల్గొన్నారు.

నేడు తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవం

నవతెలంగాణ-సంగారెడ్డి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నేడు (మంగళవారం) జిల్లాలో పారిశ్రామిక ప్రగతి ఉత్సవాన్ని నిర్వహిస్తున్నట్టు జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. తెలంగాణ పారిశ్రామిక ప్రగతి ఉత్సవాన్ని పురస్కరించుకొని జిల్లాలోని పారిశ్రామిక వాడలు, ఐటీ కారిడార్లలో సభలు, సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. ఇందులో ఐటి ఉద్యోగులు, మీసేవ కేంద్రాల నిర్వహకులు, పరిశ్రమలలో పనిచేసే ఉద్యోగులు, కార్మికులు అందరూ భాగస్వాములు కావాలని కోరారు. టిహబ్, విహబ్‌లలో కూడా ఔత్సాహిక పారిశ్రామికవేత్తల సమావేశాలు నిర్వహిస్తారన్నారు. టీఎస్ ఐపాస్‌తో పరిశ్రమల స్థాపన, అనుమతుల సులభతరం, జిల్లాకు తరలి వచ్చిన పెట్టుబడుల వెల్లువకు సంబంధించిన వివరాలను, తద్వారా పెరిగిన ఉద్యోగ ఉపాధి అవకాశాలను సమావేశంలో తెలియజేయడంతో పాటు, ఆయా వివరాలతో కూడిన పాంప్లెంట్లు ప్రచురించి అందజేస్తారన్నారు. 2014 నుంచి 2023 వరకు జిల్లాలో పారిశ్రామిక ప్రగతి, పెట్టుబడులు, ఉద్యోగ కల్పనకు సంబంధించిన వివరాలు తెలియజేస్తా రన్నారు. జిల్లాలోని అన్ని పరిశ్రమలు, మీసేవ కేంద్రాలు, రైస్ మిల్లులు, తదితరాలను సీరియల్ బల్బుల తో అలంకరించి, దశాబ్ది ఉత్సవాల లోగో, ఫ్లెక్సీలను ఏర్పాటు చేసినట్లు తెలిపారు. జిల్లాస్థాయిలో పారిశ్రామిక ప్రగతి ఉత్సవం పటాన్చెరు జిఎంఆర్ ఫంక్షన్ హాల్‌లో నిర్వహించడానికి అన్ని ఏర్పాట్లు పూర్తయ్యాయన్నారు. తెలంగాణ పారిశ్రా మిక ప్రగతి ఉత్సవంలో పరిశ్రమలు, అనుబంధ శాఖల అధికారులు, పారిశ్రామిక సంస్థల యాజమాన్యాలు, ఉద్యోగులు, కార్మికులు పెద్దఎత్తున హాజరై విజయవంతం చేయాలన్నారు.



మంత్రి పర్యటనా ఏర్పాట్ల పరిశీలన

నవతెలంగాణ-మునిపల్లి

ఈనెల 7న (బుధవారం) సాగునీటి దినోత్సవం సందర్భంగా సంగారెడ్డి జిల్లా మునిపల్లి మండలం చిన్నచెల్మెడకు ఆర్థిక శాఖ మంత్రి తన్నీరు హరీశ్‌రావు వస్తున్న సందర్భంగా.. జిల్లా కలెక్టర్ డాక్టర్ శరత్, జిల్లా ఎస్పీ రమణ కుమార్, అడిషనల్ కలెక్టర్ వీరారెడ్డిలు సభ స్థలం ఏర్పాట్లను సోమవారం పరిశీలించారు. సభ ఏర్పాట్లలో అధికారులు నిర్లక్ష్యం చేయొద్దని ప్రజలకు ఇబ్బందుల్లేకుండా చూడాలని ఆదేశించారు. వారి వెంట గ్రామ సర్పంచ్ విజయ్ భాస్కర్, ఎంపీటీసీ రాజశేఖర్, నీటిపారుదల శాఖ సిఈ అజయ్ కుమార్, ఎస్ఈ మురళీధర్, సంగారెడ్డి ఆర్డీఓ రవీందర్‌రెడ్డి, డీఎస్పీ రవీందర్ రెడ్డి, జిల్లా వ్యవసాయాధికారి నర్సింహ్మారావు, స్థానిక జడ్పీటీసీ పైతర మీనాక్షి, తహసీల్దార్ శివకుమార్, ఎంపీడీఓ హరినందన్రావు, ఎంపీఓ అంజనీదేవి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు పైతర సాయికుమార్, మండల అధ్యక్షుడు విజయ్ కుమార్, గ్రామ ఉప సర్పంచ్ దత్తుగౌడ్, బీఆర్ఎస్ చిన్నచెల్మెడ గ్రామ అధ్యక్షుడు మోహన్, నాయకులు మొగులయ్య తదితరులు ఉన్నారు.

విద్యుత్ రంగంలో గుణాత్మక మార్పులు

- తలసరి విద్యుత్ వినియోగంలో దేశంలోనే తెలంగాణ టాప్
- విద్యుత్ విజయోత్సవ సభలో ఎమ్మెల్యేలు మహిపాల్‌రెడ్డి, మాణిక్‌రావు

నవతెలంగాణ-పటాన్‌చెరు





ప్రత్యేక తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే తీవ్ర విద్యుత్ కొరత ఏర్పడుతుందంటూ రాష్ట్ర విభజన సమయంలో పలు పార్టీల నాయకులు చేసిన విమర్శలను తిప్పికొడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ తొమ్మిదేళ్ల పదవీకాలంలో తలసరి విద్యుత్ వినియోగంలో రాష్ట్రాన్ని దేశంలోనే మొట్టమొదటి స్థానంలో నిలిపారని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు.తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా నాలుగో రోజైన సోమవారం పట్టణంలోని జిఎంఆర్ ఫంక్షన్ హాలులో తెలంగాణ విద్యుత్ విజయోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి కేసీఆర్ దూర దృష్టితో విద్యుత్ రంగంలో చేపట్టిన సంస్కరణలు అద్భుతమైన ఫలితాలు సాధించాయని ఆనందం వ్యక్తం చేశారు. నాడు గత పాలకుల నిర్లక్ష్యంతో పరిశ్రమలపై ఆధారపడ్డ కార్మికులు నెలలో 20 రోజులు మాత్రమే విధులు నిర్వర్తిస్తూ అరకోర జీతాలతో నరకయాతన అనుభవించారని తెలిపారు. నేడు ప్రతి పరిశ్రమకు 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్తు అందించడం మూలంగా మూడు షిఫ్టుల్లో పరిశ్రమలు ఉత్పత్తులు కొనసాగించడంతోపాటు కార్మికులు సైతం ఓటీలు చేసుకునే పరిస్థితులు ఏర్పడ్డాయని ఆనందం వ్యక్తం చేశారు. దీంతో పాటు జాతీయ అంతర్జాతీయ పరిశ్రమలు తెలంగాణలో పెట్టుబ డులు పెట్టేందుకు ఆసక్తి చూపుతున్నాయని తెలిపారు. వ్యవసాయ రంగం, గృహాలకు సైతం 24 గంటల పాటు నాణ్యమైన విద్యుత్తు అందిస్తున్న ఏకైక ప్రభుత్వం బీఆర్ఎస్ ప్రభుత్వం అన్నారు.శరవేగంగా అభివృద్ధి చెందుతున్న పటాన్ చెరు నియోజకవర్గంలో పెరుగుతున్న కాలనీలకు అనుగుణంగా ఎప్పటికప్పుడు శాఖ అధికారులతో సమావేశాలు నిర్వహించడంతో పాటు డిమాండ్ కు అనుగుణంగా ట్రాన్స్ఫార్మర్లు, సబ్ స్టేషన్లు సైతం ఏర్పాటు చేస్తున్నామన్నారు. ఇటీవల నియోజకవర్గంలో మూడు సబ్ స్టేషన్ల ఏర్పాటు కోసం ప్రభుత్వం 45 కోట్ల రూపాయలు కేటాయించడం జరిగిందన్నారు.విద్యుత్ శాఖ ప్రగతిలో కీలక పాత్ర పోషిస్తున్న ప్రతి ఒక్క అధికారికి ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు. విజయోత్సవ సభ సందర్భంగా నిర్వహించిన ధూంధాం కార్యక్రమాలు అందరినీ అలరించాయి.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ ప్రభాకర్, పటాన్ చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, డీఎస్పీ భీమ్ రెడ్డి, డిఆర్డిఏ పిడి శ్రీనివాసరావు, ఎంపీపీలు సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి ప్రవీణ విజయభాస్కర్ రెడ్డి, జెడ్పీటీసీలు సుప్రజా వెంకట్ రెడ్డి, సుధాకర్ రెడ్డి, కుమార్ గౌడ్. మున్సిపల్ చైర్మన్లు పాండురంగారెడ్డి, రోజా బాల్ రెడ్డి, కార్పొరేటర్లు మెట్టు కుమార్ యాదవ్, పుష్ప నగేష్, సింధు ఆదర్శ్ రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కుమార్ గౌడ్, విద్యుత్ శాఖ డీఈ రమేష్ చంద్ర, ఏడి దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

జహీరాబాద్ : విద్యుత్ సరఫరాలో తెలంగాణ రాష్ట్రం నెంబర్ వన్‌గా ఉన్నదని జహీరాబాద్ ఎమ్మెల్యే మాణిక్యరావు అన్నారు. జహీరాబాద్ నియోజకవర్గంలోని పివిఆర్ గార్డెన్ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం నిర్వహించిన విద్యుత్ ప్రగతి వేడుకలకు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి విద్యుత్ సంబురాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. విద్యుత్ రంగంలో తెలంగాణ దేశానికే ఆదర్శమన్నారు. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో సీఎం కేసీఆర్ ప్రభుత్వం రైతులకు 24 గంటలు ఉచిత విద్యుత్ సరఫరా చేస్తున్నదని గుర్తు చేశారు. తెలంగాణ రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెందడానికి మూల కారణం విద్యుత్ సౌకర్యమేనేని.. విద్యుత్ సరఫరా పై తెలంగాణ రాష్ట్రం వెనక్కి తగ్గబోదన్నారు. ఈ కార్యక్రమంలో సీడీసీ చైర్మన్ ఉమాకంత్ పాటిల్, మాజీ ఆత్మ కమిటీ చైర్మన్ రామకృష్ణ రెడ్డి, మాజీ ఎంపీపీ విజయ్ కుమార్, మాజీ మున్సిపల్ చైర్మన్ లు మంకల్ సుభాష్, మురళి కృష్ణ గౌడ్, సీనియర్ నాయకులు గోవర్ధన్ రెడ్డి, సుభాష్ రెడ్డి, పాండురంగ రెడ్డి, వైజ్యానాత్, బాసిత్, న్యాల్కల్ మండల వైస్ ఎంపీపీ గౌసొద్దిన్, కేతకీ ఆలయ చైర్మన్ నీల వెంకటేశం, మాజీ జడ్పీటీసీ మనెమ్మా, ఇప్పేపల్లి పీఏసీఎస్ చైర్మన్ మచ్చుందర్, శ్రీనివాస్‌రెడ్డి, బీఆర్ఎస్ జహీరాబాద్ పట్టణాధ్యక్షులు సయ్యద్ మొహియుద్దిన్ తదితరులు పాల్గొన్నారు.

ఆశాల ఎగ్జామ్స్‌ను రద్దు చేయాలి

నవతెలంగాణ-జోగిపేట



ఆశాలకు ప్రభుత్వం నిర్వహించ తలపెట్టిన పరీక్షను వెంటనే రద్దు చేయాలని సీఐటీయూ అందోల్ డివిజన్ కార్యదర్శి డి.విద్యాసాగర్ డిమాండ్ చేశారు. సోమవారం జోగిపేట, తలెల్మా, పుల్కల్ పీహెచ్సీల ముందు ధర్నాలు చేసి అనంతరం వినతి పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత 15 ఏండ్లుగా గ్రామీణ ప్రాంతాల్లో పేదలకు, గర్భిణీ స్త్రీలకు ఎన్నో రకాల సేవలు చేస్తున్న ఆశా వర్కర్లను.. ఎగ్జామ్ పేరుతో ప్రభుత్వం తీసివేసే కుట్ర పన్నుతున్నదన్నారు. ఈ పరీక్ష నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. తక్షణమే ఆశ వర్కర్లకు కనీస వేతనం అమలు చేసి ఏఎంసీతో సంబంధం లేకుండా వేతనం చెల్లించాలన్నారు. ఆశాలకు పని భారం తగ్గించాలని, ప్రసూతి సెలవులు మంజూరు చేయాలన్నారు. జాబ్ చాటు విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తక్షణమ ఎగ్జామ్ రద్దు చేయాలని.. లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆశ యూని యన్ జిల్లా నాయకులు యశోద, గంగమని, లక్ష్మి, శిరీష, మరియమ్మ, సంతోష, అంజమ్మ, విమల, పరం జ్యోతి, నందిని, చంద్రకళ తదితరులు పాల్గొన్నారు.

గీతమ్‌లో పీఎఫ్‌ఎంఏపై వర్క్‌షాప్

నవతెలంగాణ-పటాన్‌చెరు

గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయంలోని గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో ఈనెల 19-21 తేదీల్లో 'ఫిజిక్స్ ఆఫ్ ఫ్లూయిడ్స్ అండ్ అప్లికేషన్స్' (పీఎఫ్ఎంఏ)పై మూడ్రోజుల వర్క్ షాప్ నిర్వహిస్తున్నారు. ఈ విషయాన్ని కార్యక్రమ నిర్వాహకులు ప్రొఫెసర్ కె.మారుతీప్రసాద్, డాక్టర్ మహతర్ రెజాలు సోమవారం విడుదల చేసిన సంయుక్త ప్రకట నలో వెల్లడించారు. ఫ్లూయిడ్ డైనమిక్స్ లోని ప్రాథమిక మోడలింగ్ అంశాలు, కనిపించే నాన్ లీనియర్ డిఫరెన్షియల్ ఈక్వేషన్లను పరిష్కరించడానికి పెర్టర్బేషన్ మెథడ్స్, డిఫరెన్షియల్ ట్రాన్స్ఫర్మేషన్ మెథడ్, ఎఫ్ఎఎం, ఎఫ్వీఎం వంటి విశ్లేషణాత్మక, సంఖ్యా వర్క్స్ ను పాల్గొనేవారికి పరిచయం చేయడం ఈ వర్క్ షాప్ (పార్ట్-4) ప్రధాన లక్ష్యమన్నారు. ఇందులో పాల్గొనేవారి పరిశోధనా నైపుణ్యాలను మెరుగు పరచడానికి ఉపకరిస్తుందని, అయితే పరిమిత సంఖ్యలోనే పాల్గొన డానికి అవకాశం కల్పిస్తామన్నారు. ఆసక్తి ఉన్నవారు, వివరాలను ముందుగా తెలియజేయాలని, వారు రెండు విధాలుగా- ఆసక్తి ఉన్న సమస్యపై ప్రెజెంటేషన్‌ను తీసుకురావడం, లేదా అప్పటికప్పుడు సమస్యను ఎంచుకొని ప్రదర్శనను సిద్ధం చేసుకోవాలన్నారు. ఇందులో పాల్గొనాలనే ఆసక్తి ఉన్నవారు https://forms.gle/wdrFnKe3fZvViTyH9 లింక్ ద్వారా నేరుగా తమ పేర్లను నమోదు చేసుకోవచ్చని, లేదా ఇతరత్రా వివరాల కోసం డాక్టర్ జె. విజయశేఖర్ (9700 6688 75)ను సంప్రదించాలని సూచించారు.

అంగరంగ వైభవంగా విగ్రహ ప్రతిష్టాపనోత్సవాలు

- పాల్గొన్న ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి

నవతెలంగాణ-జిన్నారం

మండల పరిధిలోని పెద్దమ్మగూడెం గ్రామంలో ఊరడమ్మ, లింగమయ్య, బొడ్రాయి, గాలి పోచమ్మ, నవగ్రహాల గ్రామదేవతల విగ్రహ ప్రతిష్ట మహోత్సవ కార్యక్ర మాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఐదు రోజుల పాటు సాగే ఉత్సవాల్లో భాగంగా సోమవారం ముఖ్య అతిదిగా పటాన్ చెరుఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి హాజ ర ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. గ్రామస్తులంతా సమిష్టిగా ఇలాంటి కార్యక్ర మాలు నిర్వహించుకోవడం గొప్ప గొప్ప సంప్రదాయానికి నిదర్శనమన్నారు. గ్రామ దేవతల దీవెనలతో పాడి పంటలు సుభిక్షంగా ఉండాలని కోరుకున్నారు. పటాన్చెరు నియోజకవర్గంలో ఆలయాల నిర్మాణం, అభివృద్ధి కోసం నిర్విరామంగా సహాయ సహకారాలు అందిస్తున్నామన్నారు.



ఎమ్మెల్యే జీఎంఆర్‌కు గజమాలతో సత్కారం..

పెద్దమ్మ గూడెం గ్రామంలో గ్రామ దేవతల విగ్రహ ప్రతిష్టాపనోత్సవ కార్యక్రమాల్లో భాగంగా సోమవారం పటాన్చెరు ఎమ్మెల్యే జీఎంఆర్, సంగారెడ్డి జిల్లా పరిషత్ వైస్ చైర్మ న్ కుంచాల ప్రభాకర్, బీఆర్ఎస్ రాష్ట్ర నేత జిన్నారం వెంక టేశం గౌడ్, సర్పంచ్ అంతి రెడ్డి గారి లావణ్య శ్రీనివాస్ రెడ్డి, ఉప సర్పంచ్ నీలం సంజీవ, ఎంపీటీసీ కోరబోయిన లావణ్య నరేష్, గ్రామపంచాయతీ పాలకవర్గం బృందానికి ఇతర నేతలకు పెద్దమ్మ గూడెం గ్రామస్తులు, యాదవ సోదర బృందాలు ప్రత్యేకంగా ఆహ్వానించారు. ఎమ్మెల్యే బృందాన్ని గజమాలతో సత్కరిస్తూ సాదరంగా డప్పు చప్పులతో ఊరేగింపుగా పచ్చ తోరణాలు మంగళ వాయిద్యాలు వేదమంత్రోచ్చారణల మధ్య ఘనమైన స్వాగతాన్ని పలికారు. ఈ సందర్భంగా మూకుమ్మడి స్వాగత సత్కారంతోపాటుగా శాలువాలతో సత్కరించారు.



250 మొక్కలు నాటిన ఖానపూర్ పంచాయతీ పాలకవర్గం

నవతెలంగాణ-హత్నూర



ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకొని మండల పరిధిలోని తుర్కల ఖానపూర్ గ్రామపంచాయతీ పాలకవర్గం ప్లాస్టిక్ రహిత సమాజం నిర్మించాలనే సదుద్దేశంతో బీట్ టు ప్లాస్టిక్ పొల్యూషన్ నినాదంతో గ్రామస్తులకు అవగాహన నిర్వహించడం తోపాటు 250 మొక్కలు నాటారు. ప్లాస్టిక్ కరిగిపోక అలాగే భూమిలో ఉండి పోవడంతో వర్షాధారపు నీరు భూమిలోకి పోకుండా అడ్డుపడతుందని పాలకవర్గ సభ్యులు తెలిపారు. ప్లాస్టిక్‌ను నిర్మూలించి చెట్లను పెంచి పర్యావరణాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ చంద్ర గౌడ్, పంచాయతీ కార్యదర్శి ప్రభు కుమార్, వార్డు మెంబర్ శ్రీశైలం యాదవ్, మహేష్ గౌడ్, దుర్గేష్, రాములు, బిక్షపతి, నర్సింలు, గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

IN THE COURT OF THE HON'BLE JUNIOR CIVIL JUDGE ANDOLE AT JOGIPET
O.S. No 24 of 2023
Between-
Smt M. Sujatha and 3 others
...Petitioners/Plaintiffs
AND
M. Shanthaiah and others
...Respondents/Defendants
NOTICE
To
All concerned
...Respondent/Defendant No.3

Whereas, the petitioners filed the above suit for grant of Declaration of Legal Heirs and Successors of their mother late M. Laxmi and declare them absolute owners of suit schedule property against the respondents.

If any one has any objection in declaring the petitioners are legal heirs and Successors of their mother late M. Laxmi and declaring the petitioners are absolute owners of the suit schedule property, he or she may appear either in person or through counsel on 16-06-2023 at 10.30 a.m. before the Hon'ble Junior Civil Judge Andole at Jogipet and to file written objection if any against the application. failing which the petition will be heard as per law.

// By order of the Court //
K.N.BHASKAR
N. DATTATRI
Advocates, Sangareddy
Dated -06-2023
Place Sangareddy

IN THE COURT OF THE IVTH ADDL. DISTRICT JUDGE AT SANGAREDDY
O. P. No. 01 of 2022
Between:
Jalaba Sony @ Halege Sony and others.
... Claiamants.
And
K. Chena Basappa and others.
.. Respondents.
NOTICE
To
1.Krumungi Chena Basappa S/o. Mallappa. Aged: 25 yrs, Occ: Driver of Crime vehicle Tractor bearing No. TS15UE0668. R/o Nizampur (V), Sadashivpet Town, Sangareddy Dist.
2. V. Pavan Kumar So V. Narsimulu, Aged about 35 years, Occ: Owner of Tractor bearing No. TS15UE0668, R/o H.No. 4-1-98, Sadashivpet Town, Sangareddy District.

Take notice that the above Claimants have filed claim for compensation on the death of Mohan in the Motor vehicle accident against both of you and another before the Hon'ble [Vth Addl, District Judge at Sangareddy. The said case is posted on 18-8-2023 for appearance of both of you before the said court at about 10:30 a.m.

Hence I hereby call upon both of you to appear before the above said court on the above said date and time either in person or through advocate thoroughly instructed by both of you, otherwise the matter will be heard and determine setting you as exparte in absence of both of you.

(BY ORDER OF THE COURT)
CH. PRAKASH,
Advocate,
Sangareddy.
937307080

వారం రోజుల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఖాళీ చేస్తాం

చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తాం
జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్



నవతెలంగాణ-చిలిపిచెడ్ : వారం రోజుల్లో ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఖాళీ చేస్తామని, చివరి గింజ వరకు ధాన్యాన్ని కొనుగోలు చేస్తామని జిల్లా పౌర సరపరాల అధికారి శ్రీనివాస్ అన్నారు. మండలంలోని సోమక్కపేట సొసైటీ ఆధ్వర్యంలో కొనుగోలు చేస్తున్న చిట్కుల్ కొనుగోలు కేంద్రాన్ని జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా పౌర సరఫరాల అధికారి శ్రీనివాస్ మాట్లాడుతూ చిలిపిచెడ్ మండలానికి చెందిన ధాన్యం కొనుగోలును 5 రైస్ మిల్లులతో మాట్లాడి, ట్రాన్స్‌పోర్టర్లకు సలహాలు ఇచ్చి రెండు రోజుల్లో మండలంలో మొత్తం పది లారీలు తిరగాలన్నారు. వారం రోజుల్లో చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో చిట్కుల్ సర్పంచ్ గోపాల్ రెడ్డి, సివిల్ సప్లయి డిప్యూటీ తహసీల్దార్ సాదిక్, సోమక్కపేట్ సొసైటీ చైర్మన్ రామచంద్ర రెడ్డి, సీఈవో పోచయ్య, డైరెక్టర్లు శ్రీనివాస్ రెడ్డి, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలి



తెలంగాణ-నార్సింగి

తెలంగాణ ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న దశాబ్ది ఉత్సవాలను విజయవంతం చేయాలని బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు మైలారం బాబు కోరారు. మండల కేంద్రంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సమైక్య రాష్ట్రంలో వివక్షకు గురై అన్ని రంగాలలో కుదేలైన రాష్ట్రాన్ని ఉద్యమాలు చేసి సాధించుకున్న మన తెలంగాణ రాష్ట్రం, అనతి కాలంలోనే అన్ని రంగాలలో దేశానికే ఆదర్శంగా నిలవడానికి సీఎం కేసీఆర్ పరిపాలనా విధానాలే కారణమన్నారు. తెలంగాణ రాష్ట్రం పరిశ్రమలలోగాని వ్యవసాయంలోగాని ప్రతి రంగంలోనూ దేశంలోనే మొదటి స్థానంలో ఉందన్నారు. రైతుబంధు రైతు బీమా వంటి పథకాలతో ఒకప్పుడు వ్యవసాయం దండగ అనిపించిన వారితోనే వ్యవసాయం ఒక పండగ అనిపించేలా చేశారన్నారు. తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో ప్రజలు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

పారిశ్రామిక ప్రగతి ఉత్సవాన్ని విజయవంతం చేయాలి

జిల్లా కలెక్టర్ రాజర్షి షా

నవ తెలంగాణ-మెదక్ టౌన్ : రాష్ట్రావతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా మంగళవారం పారిశ్రామిక ప్రగతి ఉత్సవాన్ని నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ రాజర్షి షా సోమవారం తెలిపారు. మనోహరాబాద్ మండలం ముప్పిరెడ్డి పారిశ్రామికవాడలోని సనోఫి హెల్త్ కేర్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ ఆవరణలో పారిశ్రామిక ప్రగతి ఉత్సవాన్ని నిర్వహిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పారిశ్రామిక రంగంలో సాధించిన ప్రగతిని, టి.ఎస్. ఐపాస్ ద్వారా పరిశ్రమల స్థాపనకు సులభతరంగా ఇస్తున్న అనుమతులు తదితర విషయాలను ప్రస్తావించడం జరుగుతుందన్నారు. అంతేగాక సులభతర విధానం వల్ల రాష్ట్రానికి, జిల్లాకి తరలివచ్చిన పెట్టుబడులు, స్థాపించిన పరిశ్రమలు, వచ్చిన ఉద్యోగ ఉపాధి అవకాశాలను తదితర అంశాలను వివరించేలా కార్యక్రమాలు ఏర్పాటు చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, పారిశ్రామికవేత్తలు, తదితరులు పాల్గొంటారని కలెక్టర్ రాజర్షిషా తెలిపారు.

రేగోడు మండలానికి రెగ్యులర్ కరెంట్ ఏఈని నియమించాలి

నవతెలంగాణ-రేగోడు : రేగోడు మండలానికి రెగ్యులర్ కరెంట్ ఏఈ లేకపోవడంతో ఇబ్బందులు తలెత్తుతున్నాయి. ఇన్చార్జి ఏఈ అందుబాటులో లేకపోవడంతో రేగోడు మండల రైతులు ఏదైనా కరెంటు సమస్యలు వస్తే చాలా ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు ఏం డి సర్దార్ అన్నారు. జిల్లా అధికారులు రేగోడు మండలం పైన ప్రత్యేక చొరవ తీసుకొని రేగోడు మండలానికి రెగ్యులర్ కరెంట్ ఏఈని నియమించాలని కోరారు.

జెడ్పీహెచ్ఎస్‌ను తనిఖీ చేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సోమవారం దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు ఆకస్మిక తనిఖీ చేశారు. మన ఊరు మనబడి పనులను పరిశీలించి, నత్త నడకన నడుస్తున్న పనులను చూసి సంబంధిత అధికారులకు ఫోన్లో మాట్లాడారు. వేసవి సెలవుల్లో అదనపు గదులను ఎందుకు పూర్తి చేయలేదని అధికారులను అడిగారు. పాఠశాల అదనపు గదులు, సంపు, టాయిలెట్స్ పనులు వేగవంతం చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అదేవిధంగా టాయిలెట్స్ ఎన్ఆర్ఈజీఎస్ నిధుల నుంచి కట్టించాలని గ్రామపంచాయతీ సర్పంచ్‌ను కోరారు. కాంట్రాక్టర్ రాములు గౌడ్‌ని పిలిపించి జులై మొదటి వారంలోగా అదనపు గదులు, మేజర్ అండ్ మైనర్ రిపేర్, టాయిలెట్స్‌ను పూర్తి చేయాలని కోరారు. పాఠశాలను పరిశుభ్రంగా ఉంచాలని గ్రామపంచాయతీ సిబ్బందిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో చేగుంట ప్రధానోపాధ్యాయులు రమేష్, చల్లా లక్ష్మణ్, ఏఇ మమత, పవన్, డిఇ నర్సింలు, చేగుంట గ్రామపంచాయతీ ఇవో నాగభూషణం పాల్గొన్నారు.

బీఆర్ఎస్ పార్టీ నూతన కార్యవర్గం



నవ తెలంగాణ-టేక్మాల్

టేక్మాల్ మండల పరిధిలోని పాల్వంచ గ్రామంలో నూతన బీఆర్ఎస్ పార్టీ కార్యవర్గాన్ని అందోల్ శాసనసభ్యులు ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా పులి మల్లేశం, ఉపాధ్యక్షులుగా డప్పు రాజు, ప్రధాన కార్యదర్శిగా బోయిని ధనుంజయ, కార్యదర్శిగా అన్నారం బేతయ్య , తమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు మండల పార్టీ అధ్యక్షులు భక్తుల వీరప్ప కు, సిఎస్ గ్రామ సర్పంచ్ మిల్బూరు శివకుమార్, చైర్మన్ యశ్వంత్ రెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. పార్టీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన మల్లేశం, గ్రామస్తులను ఉద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో, పార్టీ నాయకులు అమృతయ్య ,నాయకోటి సాయిలు, విట్టల్ ,మొగులయ్య, కిష్టయ్యలు ఉన్నారు.

న్యూ యార్క్ కాంగ్రెస్ పార్టీ సమావేశంలో కత్తి కార్తీక గౌడ్



నవతెలంగాణ-చేగుంట

అమెరికా దేశంలోని న్యూయార్క్ నగరంలో కాంగ్రెస్ పార్టీ అగ్ర నేత రాహుల్ గాంధీ అమెరికాలో ఉంటున్న భారతీయులతో సమావేశమై పలు అంశాలపై చర్చించారు. ఈ కార్యక్రమంలో దుబ్బాక కాంగ్రెస్ పార్టీ నాయకురాలు కత్తి కార్తిక గౌడ్ హాజరయ్యారు. పలువురు సీనియర్ నేతలతో మాట్లాడినట్టు దుబ్బాక నియోజకవర్గ పరిస్థితుల గురించి పలువురు నేతలతో చర్చించారు. సోమవారం 6:30 గంటలకు పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీతో కలిసి మాట్లాడానని ఆమె చేగుంట విలేకరులకు ఫోన్లో తెలిపారు.

బడీడు పిల్లలు పాఠశాలల్లో చదువుకోవాలి



నవతెలంగాణ-చేగుంట

బడీడు పిల్లలు బడిలో చదువుకోవాలని, బడిబాటలో కార్యక్రమంలో భాగంగా మూడవరోజు బడిబాట కార్యక్రమాన్ని సోమవారం చేగుంట మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల బాలికల, బాలుర ఉపాధ్యాయులు గ్రామంలోని ఇంటింటికి తిరిగి ప్రభుత్వ పాఠశాలలో పిల్లలను చేర్పించాలని, తల్లిదండ్రులకు కోరారు. ప్రభుత్వ పాఠశాలలో డిజిటల్ బోధన, ల్యాబ్ సౌకర్యం, గ్రంథాలయం, ఉచిత పాఠ్య పుస్తకాలు, యూనిఫాంలు అందిస్తారని, మధ్యాహ్న భోజనం కూడా విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం అందిస్తుందని, విద్యార్థుల తల్లిదండ్రులకు ఉపాధ్యాయులు వివరించారు. ఈ కార్యక్రమంలో చేగుంట కాంప్లెక్స్ ప్రధాన ఉపాధ్యాయులు రమేష్, ఉపాధ్యాయులు చల్లా లక్ష్మణ్, సుమతి, యాదగిరి, శ్రీనివాస్, శ్రుతి, రాధ, సత్యనారాయణ, వెంకటేష్, సరస్వతి, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

జిల్లా సమాఖ్య భవనాన్ని ప్రారంభించిన మంత్రి

నవ తెలంగాణ-మెదక్ టౌన్

పుట్టుక నుంచి చావుదాకా ఆలోచిస్తు విభిన్న కార్యక్రమాలు అమలు చేస్తున్నది తెలంగాణ ప్రభుత్వమని రాష్ట్ర ఆర్థిక, వైద్య ఆరోగ్య శాఖామంత్రి హరీష్ రావు అన్నారు. సోమవారం స్థానిక ఎంపీడీఓ కార్యాలయ ప్రాంగణంలో నూతనంగా నిర్మించనున్న జిల్లా మహిళా సమాఖ్య భవన నిర్మాణానికి శంఖుస్థాపన చేశారు. ఈ సందర్భంగా మంత్రి హరీశ్‌రావు మాట్లాడుతూ మహిళలకు ఓర్పు, సహనం ఎక్కువని వారి సంక్షేమాన్ని కాంక్షించి ప్రభుత్వం మహిళలకు పెద్దపీట వేసి మహిళల కోసం పలు ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేస్తున్నదన్నారు. నాడు ఊర్లో కెళ్లాలంటే గతుకుల రోడ్లు, వెళ్తే ఖాళీ బిందెలతో మహిళలు అడ్డుపడేవారన్నారు. కానీ నేడు నీళ్ల యుద్ధాలు లేవు, కరెంటు గోస లేదన్నారు. వలస వెళ్లిన వారు తిరిగి ఊర్లకు వస్తున్నారని, నేడు కేసీఆర్ చేపట్టిన సంక్షేమ పథకాల తో ఊళ్ళకు కల వచ్చిందన్నారు. పేదింటి ఆడపిల్ల పెళ్ళికి ఒక లక్ష 116 రూపాయలు ఇస్తున్నారన్నారు. వైద్యరంగాన్ని మెరుగుపరచి డయాగ్నస్టిక్ , టిఫా స్కానింగ్ వంటి అన్ని సౌకర్యాలు కల్పించడం వల్ల నేడు వందకు 81 శాతం ప్రభుత్వాసుపత్రులలో ప్రసవాలు జరుగుచున్నాయన్నారు. నాడు నేను రాను బిడ్డో సర్కారు దవాఖానకు అన్న వారు నేడు నేను పోత బిడ్డో సర్కారు దవాఖానాకు అంటున్నారని మంత్రి తెలిపారు. పుట్టిన బిడ్డకు ఇస్తున్న కేసీఆర్ కిట్ మాదిరే, తలి బిడ్డ ఆరోగ్యంగా బలంగా ఉండాలని ఈ నెల 16 నుంచి కేసీఆర్ న్యూట్రిషన్ కిట్ అందజేయనున్నామన్నారు. ఆరోగ్యలక్ష్మి ద్వారా పాలు , గ్రుడ్లు అందజేస్తున్నామన్నారు. అదేవిధంగా ఈ నెలాఖరు నుంచి గృహలక్ష్మి కార్యక్రమం



ద్వారా సొంత జాగా కలిగిన వారికి ఇండ్లు నిర్మించుకొనుటకు రూ.3 లక్షల ఆర్థిక సహాయానానికి శ్రీకారం చుట్టనున్నామన్నారు. మహిళా సమాఖ్య ఆర్థిక బలోపేతానికి పట్టణంలోని వాణిజ్య ప్రాంతమైన స్థలాన్ని కేటాయించామన్నారు. మంజీర పేర తమ ఉత్పత్తులను విక్రయించుకొనుటకు, అద్దెల ద్వారా ఆదాయం సముపార్జించుకొనుటకు భవనంతో పాటు దుకాణ సముదాయాలను నిర్మించుకొనుటకు ప్రతిపాదించిన రూ.50 లక్షలకు అదనంగా మరో రూ.50 లక్షలు మొత్తం కోటి రూపాయలతో నిర్మిస్తామన్నారు. ఈ సందర్భంగా 280 మహిళా సంఘాలకు రూ.23.51 కోట్ల బ్యాంక్ లింకేజి చెక్కును మంత్రి మహిళా సమాఖ్యకు అందజేశారు.

డీసీసీబీని ప్రారంభించిన మంత్రి

ఎమ్మెల్యే కాంప్ కార్యాలయం సమీపంలో నిర్మించిన డీసీసీబీ భవనాన్ని



మంత్రి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మెదక్ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, ఎమ్మెల్సీ శేరి సుభాష్ రెడ్డి, జిల్లా కలెక్టర్ రాజర్షి షా, ఇఫ్కో డైరెక్టర్ దేవేందర్ రెడ్డి, డీసీసీబీ చైర్మన్ చిట్టి దేవేందర్ రెడ్డి, మేనేజర్ వేణుగోపాలాల్ రెడ్డి, డీఆర్డీఓ శ్రీనివాస్, ఆర్.డి.ఓ. సాయి రామ్, మహిళా సంఘాల సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

పీఆర్‌టీయూ జిల్లా భవనానికి నిధుల మంజూరు

పీఆర్‌టీయూ జిల్లా నిర్మాణానికి 500 గజాల స్థలాన్ని కేటాయించినట్లు మంత్రి హరీష్ రావు అన్నారు. భవన నిర్మాణం కొరకు రూ.20 లక్షలు మంజూరు చేసినట్లు ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పీఆర్‌టీయూ నాయకులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

దేశంలోనే తెలంగాణ రాష్ట్రం విద్యుత్ మిగులు రాష్ట్రం

జెడ్పీటీసీ కృష్ణా రెడ్డి
తెలంగాణ-నార్సింగి

తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా సోమవారం దుబ్బాక నియోజకవర్గ విద్యుత్తు విజయోత్సవం కార్యక్రమాన్ని దుబ్బాక కేంద్రంలోని శ్రీ సాయి బాలాజీ గార్డెన్స్‌లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి, సిద్దిపేట జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్, వివిధ మండలాల జెడ్పీటీసీలు, విద్యుత్తు ఏఈలు తదితరులు పాల్గొన్నారు. నార్సింగి మండలం నుంచి నార్సింగి జెడ్పీటీసీ బాణాపురం కృష్ణారెడ్డి, నార్సింగి విద్యుత్తు ఏ.ఈ సి.హెచ్ స్వామి విద్యుత్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా కృష్ణారెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటుకు ముందు 2,700 మెగావాట్ల లోటు విద్యుత్తు ఉండేదనీ, రాష్ట్రం ఏర్పడిన తర్వాత ముఖ్యమంత్రి కే.చంద్రశేఖర రావు ప్రభుత్వం అవలంభించిన విధానాల వల్ల విద్యుత్ మిగులు రాష్ట్రంగా అయ్యిందని,



రాష్ట్ర ఏర్పాటుకు మునుపు రూ.19 లక్షల పైచిలుకు పంపుసెట్లకు రాష్ట్రం ఏర్పడిన అనంతరం 8.61 లక్షల పంపుసెట్లు పెరిగాయన్నారు. వ్యవసాయం, పరిశ్రమలు, గృహవాసారాలు అన్నింటికీ నాణ్యమైన విద్యుత్తు సరఫరా చేసినా గాని విద్యుత్ మిగులు రాష్ట్రంగా దేశంలోనే తెలంగాణ రాష్ట్రం మిగిలిపోయిందన్నారు. రైతులకు రాష్ట్ర ప్రభుత్వం 24 గంటల నాణ్యమైన విద్యుత్ ఇస్తుందని, తెలంగాణ రాష్ట్రానికి మిగతా రాష్ట్రాలకు విద్యుత్‌లో స్పష్టమైన తేడా ఉందని ఈ సందర్భంగా కృష్ణారెడ్డి అన్నారు.

ఎమ్మార్పీఎస్ ఉమ్మడి జిల్లా మహాసభను విజయవంతం చేయాలి

నవతెలంగాణ-వెల్దుర్తి

మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి ఎమ్మార్పీఎస్ అనుబంధ సంఘాల ఉమ్మడి మెదక్ జిల్లా మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకుడు మాసయ్యపేట యాదగిరి మాదిగ, జిల్లా నాయకులు చెట్లపల్లి యాదగిరి మాదిగ, సంజీవ్ మాదిగ రవి మాదిగలు కోరారు. సోమవారం మాసాయిపేట మండల కేంద్రంలో సమావేశంలో మాట్లాడారు ఈ నెల 8వ తేదీన తూప్రాన్‌లో జరిగే ఎమ్మార్పీఎస్ మహాసభకు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ ముఖ్య అతిథిగా పాల్గొంటారని తెలిపారు. ఎస్సీల ఏబిసిడి వర్గీకరణ జీవోను తక్షణమే పార్లమెంటులో బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్ చేశారు. కేంద్రంలో అధికారంలోనికి వస్తే 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టి మాదిగ ఉపకులాలకు న్యాయం జరిగేలా చూస్తామని హామీ ఇచ్చి అధికారంలోకి వచ్చిన ఎన్ని సంవత్సరాలకు



కూడా వర్గీకరణ కాలేదంటే మాదిగల పట్ల బీజేపీ ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని విమర్శించారు. ఎమ్మార్పీఎస్ గ్రామ గ్రామాన గ్రామస్థాయి నుంచి బలోపేతం చేసి నూతన నాయకత్వం ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వంపై మాదిగల తిరుగుబాటు తప్పదని హెచ్చరించారు. ఇందులో భాగంగానే ఈ నెల 8వ తేదీన తూప్రాన్‌లోని లక్ష్మీ గార్డెన్లో జరిగే మాదిగల మహాసభను విజయవంతం చేసేందుకు ఎమ్మార్పీఎస్ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు పద్మారావు మాదిగ కిరణ్ మాదిగ రాజు మాదిగ తదితరులు పాల్గొన్నారు.

అధికారుల కనుసన్నల్లో మట్టి అక్రమ తవ్వకాలు





నవతెలంగాణ-నిజాంపేట

ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండానే మట్టి అక్రమ తవ్వకాలు జోరుగా సాగుతున్నాయని నిజాంపేట మండల ప్రజలు ఆరోపిస్తున్నారు. గత మూడు రోజుల నుంచి అడ్డగోలుగా మట్టి దందా నడుస్తున్నప్పటికీ అధికారులకు చెప్పినప్పటికీ ఎవ్వరూ పట్టించుకునే నాధుడే లేదంటూ పలువురు ఆరోపిస్తున్నారు. దాదాపు 500 వరకు మట్టితో నిండిన టిప్పర్లు తరలిస్తున్నారని ప్రభుత్వానికి రావల్సిన ఆదాయం రాకుండా అధికారులే చేస్తున్నారని ఆరోపణలు జోరుగా వినిపిస్తున్నాయి. మట్టిని తరలించాలంటే మైనింగ్, రెవెన్యూ అధికారుల అనుమతి ఉండాలని, అవేమీ లేకుండానే అడ్డగోలుగా మట్టిని తరలిస్తూ ప్రభుత్వ ఆదాయానికి గండికొడుతున్నారనే విమర్శలు జోరుగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ అధికారులు వెంటనే స్పందించి మట్టి తవ్వకాల దందాకు చరమగీతం పాడాలని పలువురు కోరుతున్నారు.

జాండీస్ కుటుంబాలను పరామర్శించిన జెడ్పీటీసీ



నవతెలంగాణ-నిజాంపేట

మండలంలోని నస్కల్ గ్రామంలో గత మూడు రోజుల క్రితం జాండీస్ వచ్చిన విషయం తెలుసుకున్న జెడ్పీటీసీ పంజా విజయ్‌కుమార్ బాధిత కుటుంబాలను పరామర్శించి, ఏదైనా ఇబ్బంది కలిగినట్టు అయితే వెంటనే సమాచారమివ్వాలన్నారు. ఎవరు కూడా అధైర్య పడవద్దని వారికి ధైర్యం చెప్పారు వచ్చేది వర్షాకాలం కాబట్టి ఎక్కడైనా వాటర్ ప్రాబ్లం ఉంటే తొందరగా ప్రాబ్లమ్స్ పరిష్కరించాలని జెడ్పిటిసి పంజా విజయ్ కుమార్ నస్కల్ సర్పంచ్, కార్యదర్శిని ఆదేశించారు. ఈ విషయంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సర్పంచి కవిత కార్యదర్శి మమత పి హెచ్ సి ప్రగతి ధర్మారం స్టాఫ్ డాక్టర్ హరిప్రియ మెడికల్ ఆఫీసర్ శ్యామల సూపర్వైజర్ రేణుక ఏఎన్ఎం ఆశా వర్కర్స్ సంతోషా రేఖ జిల్లా అసిస్టెంట్ మలేరియా ఆఫీసర్ ఎస్ యు ఓ శ్రీనివాస్ సి హెచ్ ఓ చందర్ ల్యాబ్ టెక్నీషియన్స్ వంశి జ్యోతి మాజీ సొసైటీ చైర్మన్ దేశెట్టి లింగం ముదిరాజ్ మండల అధ్యక్షులు జాల పోచయ్య ఎమ్మార్పీఎస్ టీఎస్ మెదక్ జిల్లా అధ్యక్షులు గరుగుల శ్రీనివాస్ తాడం శ్రీకాంత్ బాబు నస్కల్ యువత యూత్ సభ్యులు పాల్గొన్నారు

దుబ్బాక పచ్చటి పంటలకు నిలయం

మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి
నవ తెలంగాణ-దుబ్బాక



'గతంలో దుబ్బాక మండలం అంటేనే కరువు ప్రాంతానికి ప్రసిద్ధి. ఊరంతా పండించినా లారీ లోడు నిండేది కాదు. కరెంటు రాక నీళ్ల లేక దుబ్బాక నియోజకవర్గ రైతాంగం హరిగోస పడేటోళ్లం. నేడు ఆ పరిస్థితి లేదు. తెలంగాణ ఏర్పడ్డాకే సీఎం కేసీఆర్ 24 గంటల నాణ్యమైన ఉచిత విద్యుత్, గోదావరి జలాలతో ప్రాజెక్టులు, చెరువులు నింపుతున్నాడు. దీంతో దుబ్బాక ప్రాంతమంతా పచ్చటి పంట పొలాలకు నిలయమైంది. ఇదే కేసీఆర్ ప్రభుత్వం సాధించిన ప్రగతి' అని మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి స్పష్టం చేశారు. తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా సోమవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని సాయి బాలాజీ గార్డెన్స్ లో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన "విద్యుత్ ప్రగతి" కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి హాజరై మాట్లాడారు. దుబ్బాక నియోజకవర్గం 90 శాతం వ్యవసాయ ఆధారిత ప్రాంతమని, రెక్కాడితే గాని డొక్కాడని పరిస్థితులు ఉండేవని గుర్తు చేశారు. నీళ్ల,కరెంటు లేక ఎంతో మంది రైతన్నలు ఆత్మహత్యలు చేసుకున్నారని సీఎం కేసీఆర్ ప్రభుత్వం కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా ప్రతి మడికి ఉచిత నాణ్యమైన విద్యుత్తు,కాళేశ్వరం జలాలని అందిస్తున్నాడని చెప్పుకొచ్చారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్,మున్సిపల్ చైర్ పర్సన్ గన్నె వనిత భూమిరెడ్డి,ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి,ఏఎంసీ చైర్ పర్సన్ చింతల జ్యోతి కృష్ణ, ఆత్మా కమిటీ చైర్మన్ నమిలే భాస్కరా చారి, పి ఏ సీ ఎస్ చైర్మన్ షేర్ల కైలాష్,ఎంపిటిసి మాధవి రెడ్డి,తోగుట పిఏసిఎస్ చైర్మన్ ,ఏఎంసీ వైస్ చైర్మన్ పద్మయ్యరైతు సమన్వయ సమితి మండలాధ్యక్షుడు వంగ బాల్ రెడ్డీ, మున్సిపల్ కమిషనర్ పాతూరి గణేష్ రెడ్డి,ఎంపీడీవో భాస్కర శర్మ, మున్సిపల్ కౌన్సిలర్లు,బొప్పాపూర్ సర్పంచ్ బండమీది బాలమణి మల్లయ్య,ఏడీఈ రాంబాబు,ఏఈ రామాంజనేయులు, కనకయ్య పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడుదాం

మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ సౌమ్య అడిషనల్ సివిల్ జడ్జ్ ప్రియాంకా
నవ తెలంగాణ -గజ్వేల్



మొక్కలు నాటుదాం పర్యావరణాన్ని పరిరక్షిద్దామని మండల్ లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ ప్రిన్సిపల్ సివిల్ జడ్జ్ సౌమ్య అడిషనల్ సివిల్ జడ్జ్ ప్రియాంకా అన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా గజ్వేల్ కోర్ట్ ఆవరణంలో మొక్కలు నాటారు. పర్యావరణంపై మనం ఇప్పుడు మేల్కోకపోతే రానున్న భావితరాలకు అన్యాయం చేసిన వారమవుతామని, బాధ్యతగా చిన్న చిన్న పరిష్కారాలతో ప్లాస్టిక్ వాడకుండా క్లాత్ బ్యాగులు వాడడం, పొల్యూషన్ కలిగించే వాహనాలు వాడకుండా ప్రజా రవాణా వాహనాలు వాడడం, బ్యాటరీ వాహనాలపై మొగ్గు చూపడం వంటి వాటిపై దృష్టి పెట్టాలన్నారు. ఉదాహరణకు రెండు మూడు నెలల కోవిడ్ సమయంలో వాహనాలు తిరగకపోవడం వల్ల కాలుష్యం వల్ల కనపడని పెద్ద పెద్ద పర్వతాలు దూర ప్రాంత ప్రజలకు కనబడడం, సకాలంలో వర్షాలు కురిసి త్రాగునీటికి, సాగునీటికి ఇబ్బందులు కలగకుండా ఉండడం వంటివి మనం చూశామన్నారు. పర్యావరణం అన్నది మన చుట్టుపక్కల మనతోపాటు ఉన్న గాలి, నీరు, భూమి వంటివి కాలుష్యం కాకుండా చూడాలన్నారు పర్యావరణ హిత కార్యక్రమాలను పెద్ద ఎత్తున చేపట్టాల్సిన అవసరముందన్నారు. కార్యక్రమంలో న్యాయవాదులు బాలల సంక్షేమ సమితి సభ్యులు దేశబోయిని నర్సింహులు మండల్ లీగల్ సర్వీస్ సిబ్బంది నరసింహ్మ చారి, యామిని కోర్ట్ సిబంది తదితరులు పాల్గొన్నారు.

కన్యకా పరమేశ్వరిని దర్శించుకున్న ఎమ్మెల్యే



నవతెలంగాణ-చేగుంట : ధర్మ పరిరక్షణ వల్లే దేశంలో ఎదుగుదల జరుగుతుందని దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ రావు అన్నారు. చేగుంట మండలం రైల్వే స్టేషన్ రోడ్‌లో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయం 18వ వార్షికోత్సవాలు జరుగుతున్నాయి. సోమవారం చివరి రోజున ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి పూర్ణాహుతి, అభిషేకం, స్వామి వారి కళ్యాణం, అమ్మవారి విడుదల కార్యక్రమాలు నిర్వహించారు. దుబ్బాక ఎమ్మెల్యే రఘునందన్ హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం వేద పండితులు ఎమ్మెల్యేను ఆశీర్వదించారు. మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అమ్మవారికి వోడిబియ్యం సమర్పించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. మానసిక ప్రశాంతత, దైవానుగ్రహం, పాడి పంటలు, ప్రజలందరూ ఆయురారోగ్యాలతో ఉండాలని ఎమ్మెల్యే కోరారు. ఆలయ కమిటీ అధ్యక్షులు తడుపునూరి నగేష్, ఎంపీటీసీ అయిత వెంకటలక్ష్మి రఘురాములు, సర్పంచ్ మంచు కట్ల శ్రీనివాస్, హనుమయ్య, చందు, రాఘవ, నర్సింలు, కిరణ్, వెంకటేశం, రాములు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

మేలుజాతి పశువులతో పాల ఉత్పత్తి అధికం

నవ తెలంగాణ-రాయపోల్



తెలంగాణ ప్రభుత్వం పశుసంపద పెంచుతూ పాల ఉత్పత్తి పెంచడానికి ఎంతో ప్రోత్సాహం కల్పిస్తుందని వడ్డేపల్లి ఎంపీటీసీ ప్రభాకర్ అన్నారు. సోమవారం రాయపోల్ మండల్ వడ్డేపల్లి గ్రామంలో తెలంగాణ దశాబ్ది ఉత్సవాలలో భాగంగా జిల్లా పశుగణాభివృద్ధి సంఘం వారి ఆదేశాలనుసారం మేలు జాతి దూడల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పశు సంపద పెంచడానికి పశు సంవర్ధక శాఖ ఆధ్వర్యంలో ఉచితంగా సబ్సిడీ రూపంలో మేలు జాతి పశువులను అందిస్తుందని పాల ఉత్పత్తి పెంచడానికి మేలు జాతి దూడల ప్రదర్శనలో 54 మేలు జాతి దుడలను ప్రదర్శించి వాటికి నటలమందు అందించడం జరిగింది .అలాగే దూడలకు చెవిపోగులు వేయడం జరిగింది అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాలలో భాగంగా డి ఎల్ డి ఏ మెదక్ వారి ఆదేశానుసారం మేలు జాతి దూడల ప్రదర్శన నిర్వహించడం జరిగింది. దీని ముఖ్య ఉద్దేశం ఏమిటంటే రైతులు గోపాలమిత్ర ద్వారా కృత్రిమ గర్భధారణ చేయించుకోవడం వల్ల మేలు జాతి దూడలు రావడం జరుగుతుంది. ఈ మేలు రకం దూడలు తొందరగా ఎదగడం వలన తొందరగా చూలు కట్టి ఈనడం జరుగుతుంది. కాబట్టి ఈ మేలు రకం పశువుల పాల ఉత్పత్తి ఎక్కువగా ఉంటుంది కాబట్టి రైతు లు ఆర్థికంగా లాభాలు పొందుతారని వివరించారు. ఈ కార్యక్రమంలో గోపాలమిత్ర సూపర్వైజర్ భాస్కర్ గౌడ్, గోపాలమిత్రులు ఎండి హర్షద్, స్వామి, రైతులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

దేశ్‌పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో రైతుల వార్షిక సమావేశం



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని భైరాన్‌పల్లి గ్రామ రైతు వేదికలో సోమవారం దేశ్‌పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో ప్రధాన రైతుల వార్షిక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వరంగల్ సీనియర్ సైంటిస్ట్ అనిల్ కుమార్, సర్పంచ్ బండి శ్రీనివాస్ గౌడ్, దేశ్ పాండే ఫౌండేషన్ జనగాం క్లస్టర్ మేనేజర్ చాగంటి నరేష్, భైరాన్‌పల్లి ఏఈఓ కల్పన మాట్లాడుతూ.. రైతులకు విత్తనాల ఎంపికపైన అలాగే ఎరువుల మోతాదుల పైన అవగా హన కల్పించారు. ఈ కార్యక్రమంలో దేశ్‌పాండే ఫౌండేషన్ ప్రతినిధులు శివ, మహేష్, పరశురాములు, సాగర్, అల్లం రాజు, ప్రేమలత, లావణ్య, వివిధ గ్రామాల నుంచి వచ్చిన రైతు సోదరులు పాల్గొన్నారు.

మనఊరు-మన బడి పనులు మొదలు పెట్టేది ఎప్పుడు?

నవతెలంగాణ-నిజాంపేట



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వేలకోట్ల రూపాయలతో ప్రభుత్వ పాఠశాలలను అభివృద్ధి చేయాలని, బాగు చేయాలనే దృఢ సంకల్పంతో ఉన్నప్పటికీ అధికారులు నాయకుల సమన్వయ లోపం వలన ఇప్పటికీ నిజాంపేట జిల్లా పరిషత్ హై స్కూల్‌లో పనులు మొదలు పెట్టలేదని గ్రామస్తులు వాపోతున్నారు. ప్రభుత్వం దాదాపు రూ.20 లక్షల వరకు మంజూరు చేసిందని పనులు మొదలు పెట్టడంలో జాప్యం జరుగుతుందని గ్రామస్తులు ఆరోపించారు. గత రెండు నెలల క్రితం డిఇఓ రాధా కిషన్ పాఠశాలను సందర్శించి జూన్ వరకు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసినప్పటికీ పనులు ఎవరు మొదలు పెట్టకపోవడం విచారించదగ్గ విషయమన్నారు. పనులు మొదలుపెట్టనట్లయితే నిధులు రద్దు అయ్యే ప్రమాదం ఉందని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండలంలోని గ్రామాలలో పనులన్నీ పూర్తయినప్పటికీ మండల కేంద్రంలో కాకపోవడం అధికారుల నిర్లక్ష్యానికి అద్దం పడుతుందని పలువురు ఆరోపిస్తున్నారు. అధికారులు ప్రభుత్వము వెంటనే స్పందించి మన ఊరు-మనబడి పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు చేపట్టాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

వికలాంగులను, అనాథ పిల్లలను ఆదుకోవాలి



నవతెలంగాణ-సిద్దిపేట అర్బన్

షెడ్యూల్ కులాల వర్గీకరణ పార్లమెంట్‌లో చట్టబద్ధత కల్పించాలని, వికలాంగులకు, అనాథ పిల్లలకు రాష్ట్ర ప్రభుత్వం ఆదుకోవాలని ఎం ఎస్ పి సిద్దిపేట జిల్లా ఇన్చార్జి లింగంపల్లి శ్రీనివాస్ అన్నారు. సోమవారం సిద్దిపేటలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 8న తూప్రాన్‌లో జరిగే మందకృష్ణ మాదిగ సమావేశాన్ని జయప్రదం చేయాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం తమ మేనిఫెస్టో పెట్టిన ఎస్సీ వర్గీకరణ అంశాన్ని దివ్యాంగులకు వికలాంగులకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవాలన్నారు. అనంతరం చలో మెదక్ కు సంబంధించిన కరపత్రాన్ని ఆవిష్కరించారు.

నవతెలంగాణ

4



సిద్దిపేట

మంగళవారం 6 జూన్ 2023

నంగునూరు మండలంలో బడిబాట



నవతెలంగాణ-నంగునూరు

ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించాలని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎస్ఎంసీ చైర్మన్లు కోరారు. బడిబాటలో భాగంగా సోమవారం నంగునూరు మండలంలో ప్రాథమిక పాఠశాల, ఉన్నత పాఠశాల ఉపాధ్యాయులు ఇంటింటా తిరుగుతూ బడి ఈడు పిల్లలను బడిలో నమోదు చేసుకున్నారు. గవర్నమెంట్ పాఠశాలలో తెలంగాణ ప్రభుత్వం కల్పిస్తున్న సౌకర్యాలను వివరించారు. ప్రైవేటు పాఠశాల వద్దు- ప్రభుత్వ పాఠశాలలు ముద్దు అంటూ నినాదాలు చేశారు. నంగునూరు మండల కేంద్రంలో ఉన్నత పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు రవీంద్ర రెడ్డి, ఉపాధ్యాయులు కె. రవి, రాజి రెడ్డి, మహిపాల్ రెడ్డి, వనిత, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు మనీష్ కుమార్, తహసీన్ సుల్తానా, శనిగరం కనకయ్య, మల్లేశం సీఆర్పీలు పెంటయ్య, మోహన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

కురుకురే పేరుతో బీడీ కార్మికులపై ఆర్థిక భారం

- బీడీలతో కార్మికుల ఆరోగ్యం హానికరం
- మరింత ప్రమాదకరం చేస్తున్న దేశాయి బీడీ కంపెనీ

నవతెలంగాణ - సిద్దిపేట

తంబాకు ఘాటు... తునికాకు కూటుతో బీడీ కార్మికులకు తెలిసీ తమ ఆరోగ్యాన్ని హానికరం చేసుకుంటున్న సమయంలో దేశాయి బీడీ కంపెనీ కార్మికులకు కొత్తగా ఆర్థిక భారాన్ని మోపుతోంది. బీడీ కార్మికులు ప్రతిరోజు పని చేస్తేనే అంతంతమాత్రంగా డబ్బు వస్తుంటాయి. అలాంటి కార్మికులకు దేశాయి బీడీ కంపెనీ డి బి ఎల్ (దేశాయ్ బ్రదర్స్ లిమిటెడ్) పేరుతో ఈమధ్య కురుకురేలు, పల్లీలకు సంబంధించిన కొన్ని తినుబండారాల ప్యాకెట్ల రూపంలో తయారుచేసి అమ్ముతున్నారు. వీరు బయట మార్కెటింగ్ కాకుండా బీడీలు తీసుకునే మునీమ్ (టేకేదార్) ద్వారా కార్మికులకు వాటిని అమ్మిపిస్తున్నరు. తమకు అవసరం లేకున్నా టేకేదార్ల భయానికి కార్మికులు వాటిని కొనుగోలు చేస్తున్నారు. దీంతో పని చేసుకునే బతికే బీడీ కార్మికులకు కంపెనీ ఆర్థిక భారాన్ని మోపుతున్నది. గత రెండు మూడు నెలలుగా ఈ తతంగం సాగుతున్నా అధికారులు ఎవరూ పట్టించుకున్న పాపాన పోలేదు. దీంతో కార్మికులు చేసేదేమీ లేక ఆ ప్యాకెట్లను కొనుగోలు చేయాల్సి వస్తోంది.

నెలకు రూ.100 నుంచి రూ.200 వరకు కొనుగోలు



డిబిఎల్ పేరుతో తీసుకువచ్చిన కురుకురే, పల్లీలకు సంబంధించిన ప్యాకెట్లను టేకేదారులు సిద్దిపేటలో ఉన్న కార్యాలయం నుంచి తమ కంపెనీలకు తీసుకొస్తున్నారు. ప్రతిరోజు బీడీలను చేసి కంపెనీకి వచ్చే బీడీ కార్మికులకు రూ.100 నుండి రూ.200 వరకు విలువగల ప్యాకెట్లను టేకేదార్లు అంటగడుతున్నారు. కార్మికులు తమకు బటవాడ పడ్డ తర్వాత లేదా తమ దగ్గర డబ్బులు ఉంటే మునీమ్‌కు ఇస్తున్నారు. బటవాడ పడే వరకు ఆగి కార్మికుల నుండి డబ్బులు తీసుకొని కంపెనీకి చెల్లిస్తున్నారు. మునీమ్‌లు చేసుకుంటేనే బతికే కార్మికులకు కంపెనీ తిరుబండారాల పేరిట ఆర్థిక భారాన్ని మోపడం సరికాదని కార్మికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.



కురుకురేలు అమ్మడం వెంటనే ఆపివేయాలి



ప్రతిరోజు పని చేసుకుని బతికే బీడీ కార్మికులకు ఆరోగ్యపరంగా ఏ కంపెనీ అయినా అండగా నిలవాలి. ఆర్థికంగా దోచుకోవడం సరికాదు. దేశాయ్ బీడీ కంపెనీ కుర్‌కురే, పల్లీ ప్యాకెట్లను బీడీ కార్మికులకు అమ్మి డబ్బు సంపాదించడం ఎంతవరకు న్యాయం. వారికి ఉపయోగపడే నిత్యవసర సరుకులు ఇచ్చిన ఏమీ కాదు. తినుబండారాలు అమ్మడం వెంటనే కంపెనీ మానుకోవాలి.

- గోపాల స్వామి, సిఐటియు జిల్లా కార్యదర్శి.

జిల్లా 10కే రన్‌లో మండల యువకులు అధిక సంఖ్యలో పాల్గొనాలి



నవతెలంగాణ-తొగుట

జిల్లా 5 కె రన్ లో మండల యువకులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఎస్ఐ బి.కర్ణాకర్ రెడ్డి కోరారు. సోమవారం మండల కేంద్రంలో ఉదయం తొగుట ఎస్సై ఆధ్వర్యంలో మండల కేంద్రం నుండి రాంపూర్ టెంపుల్ వరకు రన్నింగ్ చేశారు. ఇందులో పాల్గొన్న వారికి ప్రథమ,ద్వితీయ,తృతీ య బహుమతులు ప్రదానం చేశారు.ఈ సందర్భం గా యెస్ఐ మాట్లాడుతూ ఈ రోజు పాల్గొన్న వారు కాకుండా 12 వ తేదీన జిల్లా కేంద్రంలో జరిగే 10 కె రన్ కార్యక్రమంలో చాలా మంది యువకులు పాల్గొనాలని సూచించారు.ఈ కార్యక్రమంలో చందాపూర్ సర్పంచ్ బొడ్డు నరసింహులు యాదవ్, ఎల్లారెడ్డిపేట ఉపసర్పంచ్ ప్రవీణ్ రెడ్డి, బీఆర్ఎస్ మండల యూత్ అధ్యక్షులు మాదాస్ అరుణ్ కుమార్,వివిధ గ్రామాల యువకులు, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

నర్సాపూర్‌లో పర్యావరణ దినోత్సవ వేడుకలు



నవతెలంగాణ-ములుగు

మండల పరిధిలో నర్సాపూర్ గ్రామంలో పర్యావరణ దినోత్సవ సందర్భంగా సరిస్కా సేవా సంస్థ వారి కిసాన్ సేవా కేంద్రంలో నర్సాపూర్ గ్రామ వాసులకు పర్యావరణం, పర్యావరణ ప్రాముఖ్యత, పర్యావరణంపై శ్రద్ధ గురించి రైతులకు అర్థమయ్యేలా వివరించారు. ఈ సందర్భంగా మొక్కలు పంపిణీ చేశారు. నర్సాపూర్ గ్రామ సర్పంచ్ మల్లేష్ యాదవ్, కిసాన్ సేవా కేంద్రం అధికారులు మేనేజర్ గగన్ శర్మ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ ఐ సందీప్ యాదవ్ ఫీల్డ్ అసిస్టెంట్ సిహెచ్ లావణ్య పాల్గొన్నారు.

వెలుగు జిలుగుల తెలంగాణ దేశానికే ఆదర్శం



నవతెలంగాణ-తొగుట

కరెంటు కోతలు లేని తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శమని వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాం త్ రెడ్డి అన్నారు. సోమవారం విద్యుత్ ప్రగతి కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైస్ ఎంపీపీ బాసిరెడ్డి శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రం ఏర్పడ్డ కొన్ని రోజుల్లోనే కరెంటు కష్టాలను తీర్చిన ఘనత కేసీఆర్‌కే దక్కిందన్నారు.

నూతన వధూవరులను ఆశీర్వదించిన వైస్ ఎంపీపీ



నవతెలంగాణ-మర్కూక్

మండల పరిధిలోని పాతూరు గ్రామానికి చెందిన బీఆర్ఎస్ గ్రామ యూత్ ఉపాధ్యక్షులు చిన్నబాల ప్రశాంత్ వివాహం ఎర్రవల్లి ఫంక్షన్ హాల్‌లో సోమవారం నిర్వహించారు. వైస్ ఎంపీపీ మంద బాల్‌రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు మల్లేశ్ ముదిరాజ్, మత్స్యకారిక సంఘం అధ్యక్షుడు, ఉపాధ్యక్షుడు, కనకయ్య, రమేష్, బి ఆర్ ఎస్ సీనియర్ నాయకులు భాస్కర్, రాములు, కరుణాకర్, మల్లేశ్ యాదవ్,రామచంద్రం,కరుణాకర్ యూత్ సభ్యులు మల్లేశ్,రాజు,ప్రశాంత్,స్వామి, నవీన్ తదితరులున్నారు.

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యత



నవతెలంగాణ-బెజ్జంకి

పర్యావరణ పరిరక్షణ మనందరి బాధ్యతని సర్పంచ్ ద్యావనపల్లి మంజుల సూచించారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయ అవరణం వద్ద పర్యావరణ పరిరక్షణపై గ్రామ ప్రజలకు సర్పంచ్ మంజుల అవగాహన కల్పించారు. గ్రామస్తులతో పంచాయతీ కార్యదర్శి ప్రనీత్ రెడ్డి పర్యావరణ పరిరక్షణపై ప్రతిజ్ఞ చేయించారు. స్వచ్ఛంద సంస్థలు,వ్యాపారస్తులు పర్యావరణ పరిరక్షణకు తమ వంత చేయూత అందించాల్సిన అవశ్యకత ఉందని సర్పంచ్ కోరారు. వార్డ్ సభ్యులు, గ్రామ యువత పాల్గొన్నారు.


మృతుల కుటుంబాలకు ఆర్థికసాయం



నవతెలంగాణ-మర్కూక్

మండల పరిధిలోని పాములపర్తి గ్రామానికి చెందిన మొద్దు మధు, కార్తీక్ రోడ్డు ప్రమాదంలో, అనారోగ్యంతో జుట్టు యాదగిరి ఇటీవల మృతి చెందారు. సోమవారం తీర్మలన్న యువ సేన సభ్యులు బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేశారు. కాంగ్రెస్ పార్టీ మర్కూక్ మండలాధ్యక్షులు తాండ కనకయ్య గౌడ్ ,ఉపసర్పంచ్ పద్మ నర్సింలు,చెక్కలి మలేష్,వార్డు సభ్యులు క్రాంతి కుమార్,నాగరాజు,లక్ష్మణ్ ,రాజయ్య ,వేణు,జుట్టు కనకయ్య తదితరులున్నారు.

అంగన్వాడీ ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతాలు



నవతెలంగాణ-నంగునూరు

మండల కేంద్రంలో సోమవారం అంగన్వాడీల ఆధ్వర్యంలో సామూహిక శ్రీమంతాల కార్యక్రమం చేపట్టారు. నంగునూరులోని ఆరు అంగన్వాడీ కేంద్రాల నిర్వాహకులు పాల్గొని ఆరోగ్య అలవాట్లు వివరించారు. కార్యక్రమంలో ఐసీడీఎస్ సీడీపీఓ రమ, సూపర్ వైజర్ స్వరూప, సర్పంచ్ చౌడుచెర్ల మమతా జయపాల్ రెడ్డి, ఎంపీటీసీ కోల సునీత మహేందర్ గౌడ్, వార్డు సభ్యులు, గర్భవతులు, బాలింతలు, కిశోర బాలికలు,అంగన్వాడీ టీచర్లు తోట పద్మ, గాజర్ల ఇందిరా, రాగుల రాజెల్లవ్వ, సుద్దాల లక్ష్మీ దేవులపల్లి లక్ష్మీ, బడె విమల, ఆయాలు తదితరులు పాల్గొన్నారు.

లారీలను తక్షణమే పంపించాలని అన్నదాతల రాస్తారోకో



నవతెలంగాణ-మిరుదొడ్డి

ధాన్యం కొనుగోలు కేంద్రాలకు లారీలు రాకపోవడంతో ఇబ్బందులు ఎదురవుతున్నాయని ఆరోపిస్తూ సోమవారం అన్నదాతలు రాస్తారోకో నిర్వహించారు. ధాన్యం కొనుగోలు జరిగిన, లారీల కొరతతో తిప్పలు తప్పడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. మిరుదొడ్డి మండలం మల్లుపల్లి గ్రామ ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశారు. కొనుగోలు చేసిన ధాన్యం లారీల కొరతతో కొనుగోలు కేంద్రంలోని పేరుకుపోయిందని తెలిపారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే స్పందించి అన్నదాతలకు ఇబ్బందులు కలగకుండా లారీలను కొనుగోలు కేంద్రానికి వచ్చే విధంగా చూడాలని రైతులు డిమాండ్ చేస్తూ లింగుపల్లి చౌరస్తా వద్ద రాస్తారోకో చేశారు. సుమారు గంటపాటు రాస్తారోకో నిర్వహించడంతో వాహనాలు ఎక్కడికక్కడ నిలిచిపోయాయి. రైతులు ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి దృష్టికి సమస్యను ఫోన్ ద్వారా తెలియజేయడంతో ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి కొనుగోలు కేంద్రానికి లారీలు వచ్చే విధంగా చూస్తానని హామీ ఇవ్వడంతో రైతులు ఆందోళన విరమించారు. రైతుల పక్షపాతిగా నిలిచిన ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డికి అన్నదాతలు కృతజ్ఞతలు తెలిపారు.

కనీస వేతనం అందించరా?

- ఉపాధి హామి కూలీల సూటి ప్రశ్న
- కూలీల హక్కులను కాలరాస్తున్న కేంద్ర ప్రభుత్వం: డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పెద్ద లింగన్నగారి శంకర్



నవతెలంగాణ-దౌల్తాబాద్

ఎర్రటి ఎండలో భూమి తెగకున్న పని చేస్తున్నా కనీస వేతనం అందించడం లేదని దొమ్మాట గ్రామ ఉపాధి హమి కూలీలు అన్నారు. సోమవారం డీబీఎఫ్ నేత పెద్ద లింగన్నగారి శంకర్ బృందం దొమ్మాట గ్రామంలో పని ప్రదేశాన్ని పరిశీలించారు. కూలీల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రోజు కూలీ కనీసం వంద రూపాయలు పడటం లేదన్నారు. గతంలో ఇచ్చే పార, గడ్డ పార, మంచి నీళ్ల, వేసవి అలవెన్సు చెల్లించడం లేదన్నారు. ఈ సందర్భంగా దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పెద్ద లింగన్నగారి శంకర్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం ఎత్తేసేందుకు కేంద్ర ప్రభుత్వం కుట్ర చేస్తోందన్నారు.

పంట నష్టపరిహారాన్ని వెంటనే అందించాలి



నవతెలంగాణ-మద్దూరు

అకాల వడగండ్ల వర్షానికి దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారాన్ని అందించాలని సీపీఎం మద్దూరు మండల కార్యదర్శి ఆలేటి యాదగిరి డిమాండ్ చేశారు. మద్దూరు మండల కేంద్రంలోని సీపీఎం కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల కురిసిన అకాల వడగండ్ల వర్షానికి పంట నష్టపోయిన రైతులకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించకుండా కాల యాపన చేస్తోందన్నారు. ప్రభుత్వం పంట నష్టపోయిన ప్రతి రైతుకు నష్టపరిహారం అందించాలని డిమాండ్ చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించిన వారికి నెలలు గడుస్తున్నా డబ్బులు రావడం లేదని ఆరోపించారు. పంటలు వేసేందుకు దున్నుకాలు చేపట్టేందుకు పంట పెట్టుబడి సాయం రైతుబంధు వెంటనే విడుదల చేయాలని కోరారు. కార్యక్రమంలో నర్సిరెడ్డి, ఇరుమల్ల మహేష్, శాంత కుమార్, గంగారాం, మల్లయ్య లక్ష్మయ్య, రాజు, పాల్గొన్నారు.

బీడు భూముల్లో పచ్చదనం



నవతెలంగాణ-దుబ్బాక

సమైక్య పాలనలో దుబ్బాక మండలంలో కరెంట్ ఎప్పుడు వస్తాదో ఎప్పుడు పోతాదో తెలిసేది కాదని, వ్యవసాయం చేసే రైతన్నలు ఆగమయ్యేవారని ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి అన్నారు. సోమవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలో విద్యుత్ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన విద్యుత్ ప్రగతి కార్యక్రమంలో ఎంపీపీ హాజరై మాట్లాడారు. ప్రత్యేక రాష్ట్రమేర్పడ్డాకే సీఎం కేసీఆర్ సారథ్యంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం అన్నదాతలకు 24 గంటలపాటు నాణ్యమైన ఉచిత విద్యుత్తును అందిస్తున్నారని స్పష్టం చేశారు.దీంతో బీడువారిన భూములు సైతం పచ్చటి పంట పొలాలతో దేశానికే ధాన్యగారంగా తెలంగాణ రాష్ట్రం నిలిచిందన్నారు.2014 ముందు వ్యవసాయ బావుల వద్ద మోటార్లు కాలిపోయేవని, ట్రాన్స్ఫార్మర్లు కాలిపోయేవని గుర్తు చేశారు.నేడు ఆ పరిస్థితి లేనేలేదన్నారు.అన్నదాతల ఆర్థిక పురోగతి కోసం సీఎం కేసీఆర్ అహర్నిశలు కృషి చేస్తున్నాడన్నారు.

ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గిద్దాం

నవతెలంగాణ ములుగు

సమస్త ప్రాణుల మనుగడ సాఫీగా సాగాలంటే పర్యావరణాన్ని కాపాడుకోవడం ఒక్కటే మార్గమని అటవీ కళాశాల, పరిశోధన సంస్థ (ఎఫ్.సి.ఆర్.ఐ) అసిస్టెంట్ ప్రొఫెసర్, ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎస్.ఎస్.శ్రీనిధి అన్నారు. సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకుని అటవీ కళాశాల, పరిశోధన సంస్థ ఆధ్వర్యంలో అచ్చాయిపల్లి గ్రామంలో పర్యావరణ పరిరక్షణ కోసం అవగాహన ర్యాలీ నిర్వహించారు. గ్రామంలోని ప్రతి దుకాణం వద్ద 'ప్లాస్టిక్ సంచులు వద్దు - గుడ్డ సంచులు ముద్దు' అనే నినాదాలతో దుకాణదారులకు, ప్రజలకు అవగాహన కల్పించారు. అనంతరం గ్రామంలో పేరుకుపోయిన ప్లాస్టిక్ వ్యర్థాలను సేకరించారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చంద్రన్, కళాశాల పిజికల్ డైరెక్టర్ డా. ప్రభు, పిఈటి నరేష్, విద్యార్థులు పాల్గొన్నారు.

గజ్వేల్‌లో రామ్‌రాజ్ కాటన్ షోరూం ప్రారంభం



నవతెలంగాణ-గజ్వేల్

వ్యాపారాలకు అనుకూల ప్రాంతం గజ్వేల్ అని ఎమ్మెల్సీ యాదవరెడ్డి అన్నారు. గజ్వేల్‌లో సోమవారం వ్యాపారవేత్తలు అంకం ప్రభు లింగం, జగదీశ్వర్ ఆధ్వర్యంలో నూతనంగా ఏర్పాటు చేసిన రామ్ రాజ్ కాటన్ షోరూంను జీఎం శశిధర్ నాయక్ తో కలిసి ఎమ్మెల్సీ యాదవరెడ్డి, ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాపరెడ్డి, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, జెడ్పిటిసి మల్లేశం, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గజ్వేల్ వ్యాపార కేంద్రాలకు అనువైన ప్రదేశం అని, సీఎం కెసిఆర్ నేతృత్వంలో గజ్వేల్ రూపు రేఖలు మారాయని తెలిపారు. హైదరాబాద్‌లో ఉండే వ్యాపార కేంద్రాలు గజ్వేల్ కి రావడం శుభ సూచకమని, యువత వ్యాపారంలో రాణించాలని తెలిపారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ జఖియుద్దున్,కౌన్సిలర్స్, మున్సిపల్ మాజీ చైర్మన్ భాస్కర్,బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

8 నుంచి శాస్త్రీయ తేనెటీగల పెంపకంపై సెమినార్

నవతెలంగాణ ములుగు

ఫారెస్ట్ కాలేజ్ అండ్ రీసెర్చ్ ఇన్స్టిట్యూట్ ములుగు, సిద్దిపేట, తెలంగాణ, జాతీయ తేనెటీగల పెంపకం, తేనె మిషన్ పథకం కింద రైతులు తేనెటీగల పెంపకందారులు వాటాదారులలో తేనె ఉత్పత్తి కోసం అత్యాధునిక సాంకేతికతలను నైపుణ్యాభివృద్ధిని ప్రోత్సహించడానికి, వ్యాప్తి చేయడానికి అవగాహన కల్పించడానికి, ఆదాయం ఉపాధి కల్పన కోసం, ఇతర అధిక విలువైన తేనెటీగ ఉత్పత్తులు, వ్యవసాయం మరియు వ్యవసాయేతర కుటుంబాలకు జీవనోపాధిని అందించడం వ్యవసాయం/ తోటల పెంపకం/ అటవీ ఉత్పత్తిని మెరుగుపరచడం కోసం ఈ నెల 8న ఎఫ్‌సీఆర్ఐలోని ఆడిటోరియంలో "శాస్త్రీయ తేనెటీగల పెంపకం"పై జిల్లా స్థాయి సెమినార్, జాతీయ తేనెటీగ బోర్డు, వ్యవసాయం, రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ, భారత ప్రభుత్వం, న్యూఢిల్లీ సహకారంతో నిర్వహించనుంది. ఆసక్తి గల రైతులు నరేష్ (9849810511), శ్రీ శశాంక్ (8985972587) లను సంప్రదించాలి.

మొక్కలు కాలుష్యాన్ని తగ్గిస్తాయి

- జెడ్పి చైర్ పర్సన్ రోజా శర్మ



నవతెలంగాణ - సిద్దిపేట: మొక్కలు పర్యావరణ కాలుష్యాన్ని తగ్గించి వర్షాలు కురిసేందుకు తోడ్పడతాయని జెడ్పి చైర్ పర్సన్ రోజా శర్మ బీఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి వేలేటి రాధాకృష్ణ శర్మ అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్ కరపత్రాన్ని సోమవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతి సంవత్సరం హరితహారం లో భాగంగా లక్షల సంఖ్యలో మొక్కలు నాటి వాటిని సంరక్షించేలా కృషి చేస్తుందని అన్నారు. మీరందరూ విరివిగా మొక్కలు నాటి ప్రభుత్వానికి సహకరించాలన్నారు. కరపత్రాల ద్వారా ప్రజలకు అవగాహన కల్పిస్తున్న క్రియేటివ్ టీచర్స్ అసోసియేషన్ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు లింగ శ్రీనివాస్, ముక్క రమేష్, కార్యవర్గ సభ్యులు రేకులపల్లి లింగారెడ్డి, నందిని భగవాన్ రెడ్డి, శ్రీకాంత్, కోడిత్యాల శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా బంగారు మైసమ్మ పునః ప్రతిష్ఠ మహోత్సవం



నవతెలంగాణ-గజ్వేల్

గజ్వేల్‌లో సోమవారం పురాతన ఊడల మర్రి చెట్టు బంగారు మైసమ్మ తల్లి విగ్రహం పునః ప్రతిష్ఠ కార్యక్రమం అత్యంత వైభవంగా నిర్వహించారు. తలకొక్కుల లక్ష్మణ్, కుటుంబ సభ్యులు, కౌన్సిలర్ భాగ్యలక్ష్మి దుర్గాప్రసాద్ ఆధ్వర్యంలో పురాతన బంగారు మైసమ్మ తల్లి విగ్రహం పునః ప్రతిష్ఠ మహోత్సవాలు కన్నుల పండువగా నిర్వహించి భక్తులకు తీర్థ ప్రసాదాలతో పాటు అన్నదానం కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ యాదవ రెడ్డి, ఎఫ్ డీ సీ చైర్మన్ ప్రతాపరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ రాజమౌళి,కౌన్సిలర్స్, అయ్యప్ప దేవాలయం కమిటీ అధ్యక్షులు ఎర్రం శ్రీనివాస్, ఉపాధ్యక్షులు దుర్గం స్వామి, కొండపోచమ్మ దేవాలయం మాజీ డైరెక్టర్ అయిత సత్యనారాయణ, మాజీ కౌన్సిలర్ సుభాష్ చంద్రబోస్, గజ్వేల్ డీలర్ అసోసియేషన్ ఉపాధ్యక్షులు గుజ్జ వెంకటేశం, తుమ్మ శ్రీనివాస్, బి ఆర్ ఎస్ నాయకులు కార్యకర్తలు, గజ్వేల్ పుర ప్రముఖులు, తదితరులు పాల్గొన్నారు.

విద్యాభివృద్ధికి పెద్దపీట

- మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్



నవతెలంగాణ-గజ్వేల్

విద్యాభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ అన్నారు. గజ్వేల్ మండలం అహ్మదీపూర్ గ్రామంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కరీమొద్దీన్ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించిన ప్రొఫెసర్ జయ శంకర్ బడిబాట కార్యక్రమానికి మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్ హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రయివేటుకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు పని చేస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రభుత్వ పాఠశాలల బలోపేతానికి కృషి చేస్తోందన్నారు. ప్రతి ఒక్కరూ తమ పిల్లలను సర్కారు బడుల్లో చేర్పాలన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు సర్పంచ్ చాడ నవీన శ్రీనివాస్ రెడ్డి, రమేష్ గౌడ్, గ్రామ కార్యదర్శి శ్రీనివాస్ ఉపాధ్యాయులు హఫీజ్, రామకృష్ణ, బాలు చరణ్, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యమే మహాభాగ్యం



నవతెలంగాణ-నంగునూరు

ఆరోగ్యమే మహాభాగ్యమని, మనిషి ఆరోగ్యంగా ఉంటే ఏదైనా సాధించవచ్చని రాజగోపాల్ పేట ఎస్ఐ ఎల్. రాజు గౌడ్ సూచించారు. సోమవారం నంగునూరు మండలం గట్లమల్యాల గ్రామంలో రాజగోపాల్ పేట పోలీస్ స్టేషన్ ఆధ్వర్యంలో 5కె రన్ కార్యక్రమం ప్రారంభించారు. విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిప్పని రమేష్, వైస్ ఎంపీపీ కర్ణకంటి రేణుక వేణుగోపాల్, మాజీ ఎంపీటీసీ ఓజాలు, నాయకులు, పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

గర్భిణులు, బాలింతలు పౌష్టికాహారం తీసుకోవాలి

- చేబర్తిలో సామూహిక సీమంతాలు



నవతెలంగాణ-మర్కూక్

మండల పరిధిలోని చేబర్తి గ్రామంలో గర్భిణిలకు అంగన్ వాడీలో సీమంతాలను సోమవారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ సూపర్‌వైజర్ దెబోరా రాణి మాట్లాడుతూ గర్భిణిలు, బాలింతలు సరైన పోషకాహారం తీసుకోవాలని సూచించారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాలలో పౌష్టిక ఆహారాన్ని అందించి, గర్భిణీ స్త్రీలకు సీమంతాలు నిర్వహించి పుట్టింటి కానుక పేరుతో పండ్లు వస్త్రాలు పెట్టి గౌరవించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు రాణి, స్వప్న, గర్భిణిలు, బాలింతలు, తదితరులున్నారు

ఎస్ఐకి జన్మదిన శుభాకాంక్షలు



నవతెలంగాణ-ములుగు

ఎస్సై రంగకృష్ణను మండల యాదవ సంఘం అధ్యక్షులు ఐలేష్ యాదవ్ కలిసి శాలువాతో సన్మానించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల యాదవ సంఘం అధ్యక్షులు కైలాష్ యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ప్రజలకు నిరంతరం విద్యుత్ సరఫరా



నవతెలంగాణ- గజ్వేల్

ప్రజలకు రైతులకు నిరంతరంగా విద్యుత్ సరఫరా తెలంగాణ ప్రభుత్వానికే సాధ్యమైందని మెదక్ ఎమ్మెల్సీ డాక్టర్ యాదవ రెడ్డి, తెలంగాణ ఫారెస్ట్ చైర్మన్ వంటేరు ప్రతాప్ రెడ్డిలు అన్నారు. సోమవారం విద్యుత్ దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా స్థానిక మహతి ఆడిటోరియంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ఏర్పడ్డాక ఎలాంటి ఇబ్బందులు రాకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నారన్నారు.ఉమ్మడి రాష్ట్రంలో వేసవికాలం వచ్చిందంటే కేవలం ఆరు గంటలు మాత్రమే విద్యుత్ సరఫరా అయ్యేదని వారు గుర్తు చేశారు. ప్రస్తుతం తెలంగాణ ప్రభుత్వం రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా విద్యుత్ సరఫరా చేస్తున్నామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో తెలంగాణలో ప్రతిరోజు విద్యుత్తు ధర్నాలు రాస్తారోకోలు జరిగినట్లు వారు గుర్తు చేశారు. మిగులు విద్యుత్తును సాధించిన ఘనత తెలంగాణ ప్రభుత్వంకే దక్కిందన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపీటీసీల ఫోరం గౌరవ అధ్యక్షులు దేవి రవీందర్, ఎంపీపీ అమరావతి, జెడ్పిటిసి మల్లేశం, మున్సిపల్ చైర్మన్లు నేతి చిన్న రాజమౌళి, రాఘవేంద్ర గౌడ్, పార్టీ సీనియర్ నాయకులు భూమిరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ కృష్ణారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ జకీర్ విద్యుత్ శాఖ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

పర్యావరణాన్ని కాపాడాలని ప్రతిజ్ఞ



నవతెలంగాణ-చేగుంట

చేయి చేయి కలుపుదాం, ప్రతి ఒక్కరు మొక్కలు నాటుదాం, పర్యావరణం పరిరక్షించుకుందాం, హరిత తెలంగాణను సాధించుకోవాలనే నినాదంతో ప్రతి ఒక్కరం పర్యావరణాన్ని కాపాడుకోవాలని ఎంపీపీ మాసుల శ్రీనివాస్ అన్నారు. చేగుంట మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం ఎంపీపీ మాసుల శ్రీనివాస్, ఎంపీడీవో ఆనంద మేరీ, పంచాయతీ కార్యదర్శులు ప్రపంచ పర్యావరణ దినోత్సవంలో భాగంగా అందరూ కలిసి ప్రతిజ్ఞ చేశారు. ఈ సందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ వాతావరణ కాలుష్యాన్ని పారదోలాలని, తడి చెత్త పొడి చెత్త లేని గ్రామాలుగా తీర్చిదిద్దుకోవాలని, ప్రతి ఒక్కరు ఇంటింటికి సుమారు ఆరు మొక్కలు నాటి, భావితరాలకు చక్కటి వాతావరణాన్ని కల్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ఎంపీపీ



నవతెలంగాణ - చేగుంట

చేగుంట మండలం ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు తుడుపునురి నగేష్‌కి చేగుంట ఎంపీపీ మాసుల శ్రీనివాస్ సోమవారం రైల్వే స్టేషన్ రోడ్‌లో ఉన్న శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో శాలువాతో సన్మానించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. శ్రీ వాసవి కన్యక పరమేశ్వరి ఆలయ 18వ వార్షికోత్సవంలో భాగంగా దేవతను దర్శించుకున్నారు. అలాగే నార్సింగి జెడ్పీటీసీ బారాపురం కృష్ణారెడ్డి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో రాఘవ, నాగ భూషణం, నర్సింలు, అమర్ పాల్గొన్నారు.

ఫ్రెండ్ కుటుంబానికి రూ.50 వేల సాయం



నవతెలంగాణ-అక్కన్నపేట

అక్కన్నపేట మండలం నందారం గ్రామానికి చెందిన కర్ర చంద్రారెడ్డి అనే వ్యక్తి కొన్ని రోజుల కింద అనారోగ్యంతో మృతి చెందారు.. దీంతో ఆయన కుటుంబానికి పదవ తరగతి 1995-1996 మిత్ర బృందం సోమవారం 50 వేల రూపాయల ఆర్థిక సాయం అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మా మిత్రుల్లో ఎవరికి ఆపద వచ్చినా మేమంతా కలిసి ఆర్థిక సాయం అందిస్తామని తెలిపారు. అనంతరం రెండు నిమిషాలు మౌనం పాటించారు.

పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలి



నవతెలంగాణ -గజ్వేల్

పేదలకు డబుల్ బెడ్ రూమ్ ఇవ్వాలని పిసిసి అధికార ప్రతినిధి నాయిని యాదగిరి అన్నారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో ఎనిమిదో వార్డులో కూలిపోయిన పేదల ఇండ్లను కాంగ్రెస్ నాయకులు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కేసీఆర్ ప్రాతినిధ్య వహిస్తున్న గజ్వేల్ నియోజకవర్గం లో పేదలకు ఇండ్లు ఇవ్వడం లేదని ఆయన అన్నారు. గజ్వేల్ పట్టణంలో ఎనిమిదో వార్డులో పాతూరు సత్తమ్మ పూర్తిగా కూలిపోయినన్నారు. అందులోనే ఉంటూ జీవనం సాగిస్తున్నారు. వెంటనే పేదలకు ఇల్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు నక్క రాములు, గుంటుక శ్రీనివాస్, నాగరాజు, సాయి, మల్లారెడ్డి, శివులు, కరుణాకర్ రెడ్డి, చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు.

బహుజన రాజ్యాధికార సాధన బహుజన్ సమాజ్ లక్ష్యం

బిఎస్పీ జిల్లా అధ్యక్షుడు మోహన్

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో బిఎస్పీ మండల అధ్యక్షులు కె. ఆర్. అశోక్ అధ్యక్షతన సోమవారం మండల కార్యకర్తల సమావేశం నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా అధ్యక్షులు ఏ. ఆర్ . మోహన్ జిల్లా ఉపాధ్యక్షులు ఓం ప్రకాష్‌లు హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండల కమిటీ పూర్తి స్థాయిలో పటిష్టం చేయాలని దిశ నిర్దేశం చేశారు. కేసీఆర్ ప్రభుత్వం చేస్తున్న దశాబ్ది ఉత్సవాలలో భాగంగా నిర్వహించిన విద్యుత్ దినోత్సవాన్ని బహిష్కరించామన్నారు. 100 యూనిట్లు వాడుతున్న నిరుపేదలకు ఉచిత విద్యుత్ ఇంకా ఇవ్వలేదని, అదే నిరుపేదలు కరెంట్ బిల్లులు కట్టకపోతే విజిలెన్స్ శాఖ కేసులు పెట్టి వేధిస్తున్నారని తెలిపారు. కరెంట్ బిల్లుల కోసం రైతులను వేధిస్తున్నారని, విద్యుత్ శాఖలో ఆర్టిజిన్ ఉద్యోగస్తులను రెగ్యులర్ చేయలేదని, సమ్మె చేసిన వారి మీద ఎస్మా ప్రయోగించి విధుల నుంచి తొలగించిన కేసీఆర్ ప్రభుత్వానికి సంబురాలు చేసే నైతిక హక్కు లేదని విమర్శించారు. టీఎస్పీఎస్సి లోని దోషులను తక్షణమే అరెస్టు చేయాలని, కమీషన్ పూర్తి ప్రక్షాళన తరువాతనే గ్రూప్-1,ఇతర పరీక్షలను నిర్వహించాలని అన్నారు.



టీఎస్పీఎస్సి ముందు నిరసన చేస్తున్న బిఎస్పీ కార్యకర్తల పై, నిరుద్యోగులపై పోలీసు దౌర్జన్యాన్ని ఖండిస్తున్నామని అన్నారు. కేసీఆర్ నియంతృత్వ పాలనను గద్దె దించి బహుజన రాజ్యం స్థాపనకు కృషి చేస్తామని అతెలిపారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇంచార్జి కొండనోళ్ళ నరేష్ నియోజకవర్గ అధ్యక్షులు గూడూరి కర్ణాకర్ ఉపాధ్యక్షులు గుర్రం ఎల్లం ప్రధాన కార్యదర్శి మొండి కర్ణాకర్ ,మండల ఉపాధ్యక్షులు కనకయ్య , బివిఎఫ్ నాయకులు నాగరాజు, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

గెలుపు ఓటములు సహజం

నవతెలంగాణ-దుబ్బాక,దుబ్బాక రూరల్

జీవితంలో గెలుపు ఓటములు సహజమని వాటిని తట్టుకొని నిలబడగలిగిన వారే జీవితంలో ఉన్నత స్థాయికి ఎదుగుతారని దుబ్బాక సిఐ మున్నూరు కృష్ణ అన్నారు. రన్ ఫర్ హెల్త్ కార్యక్రమంలో భాగంగా సోమవారం ఉదయం దుబ్బాక పట్టణం నుంచి చికోడ్ వరకు 5 కె రన్ పోటీలను నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన చీకోడ్ సర్పంచ్ తౌడ శ్రీనివాస్ జండా ఊపి పోటీలను ప్రారంభించారు. ఈ పోటీలలో సుమారు 200 మంది యువకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా సిఐ కృష్ణ , సర్పంచ్ శ్రీనివాస్ మాట్లాడుతూ క్రీడాస్ఫూర్తి జీవితంలో ఒడిదుడుకులను ఎదుర్కొనడానికి ఔషధంలా పనిచేస్తుందన్నారు. మనిషికి మానసిక దృఢత్వం తో పాటు శారీరక దృఢత్వం అవసరమని ఆరోగ్య పరిరక్షణకు శారీరక దృఢత్వం ఎంతగానో దోహదపడుతుందని పేర్కొన్నారు. సమాజంలో ఐక్యతకు యువత కృషి చేయాల్సిన అవసరం ఉందని జట్టు స్ఫూర్తితో ముందుకు సాగితే సమాజమంతా ఐక్యంగా ఉంటుందన్నారు. సమాజంలో తారతమ్యాలు లేకుండా సమానత్వ సాధనకు యువత నడుం బిగించాలని కోరారు. ఈ రన్నింగ్ పోటీలలో మొదటి



స్థానంలో శ్రీనివాస్ రెండవ స్థానంలో స్వామి మూడోవ స్థానంలో భాస్కర్ నిలిచారు. విజేతలకు సీఐ కృష్ణ , సర్పంచ్ శ్రీనివాస్ , ఎస్సై మహేందర్ సిద్దిపేట జిల్లా రన్నర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు బాపురెడ్డి చేతుల మీదుగా మెడల్స్ అందించారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట రన్నర్స్ అసోసియేషన్ సభ్యులు రాజు, పరంధాములు, కో ఆప్షన్ మెంబర్ ఇస్మాయిల్, బీఆర్ఎస్ నాయకులు భూమిరెడ్డి, పీఈటిలో, దేవరాజ్ , రవి శ్రీనివాస్, భాను, చీకోడ్ గ్రామ యువకులు, తదితరులున్నారు.

నాణ్యమైన విద్యుత్తును అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ

ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్

నవతెలంగాణ-చేర్యాల:

గృహ వినియోగంతో పాటు పరిశ్రమలు, వ్యవసాయ రంగానికి నాణ్యమైన విద్యుత్తును అందిస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ అని ఎంపీపీ ఉల్లంపల్లి కరుణాకర్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర దశాబ్ది ఉత్సవాల సందర్భంగా జనగామ నియోజకవర్గ కేంద్రం లో సోమవారం నిర్వహించిన విద్యుత్ ఉత్సవాల కార్యక్రమానికి చేర్యాల మండలం నుండి ప్రజా ప్రతినిధులు,బీఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఎంపీపీ కరుణాకర్ మాట్లాడుతూ 2014 కు ముందు విద్యుత్తు ఎప్పుడు వస్తుందో, పోతుందో తెలియని పరిస్థితి ఉండేదని, విద్యుత్ కోతల వల్ల రైతన్నలు అర్ధరాత్రి అనేక రకాల అవస్థలు పడ్డారని, వ్యవసాయ బావుల వద్ద నిద్రిస్తే పాములు, తేళ్లు కుట్టి మరణించిన సందర్భాలు లేకపోలేదన్నారు. దేశంలో విద్యుత్ కోతలు లేని



ఏకైక రాష్ట్రం తెలంగాణ అని అన్నారు. తరలి వెళ్లిన వారిలో పార్టీ మండల అధ్యక్షులు అనంతుల మల్లేశం, సర్పంచ్ ల ఫోరం మండల అధ్యక్షులు పెడతల ఎల్లారెడ్డి, కొమురవెల్లి దేవస్థానం కమిటీ డైరెక్టర్ సూటిపల్లి బుచ్చిరెడ్డి, సోషల్ మీడియా మండల అధ్యక్షులు తాటికొండ సదానందం, రైతు సమన్వయ సమితి జిల్లా సభ్యులు అంకుగారి శ్రీధర్ రెడ్డి, పార్టీ రాష్ట్ర నాయకులు ముస్త్యాల బాల నర్సయ్య, యూత్ నాలుగు మండలాల ఇంచార్జి శివ గారి అంజయ్య, మిట్టపల్లి శ్రీనివాస్ రెడ్డి ఉన్నారు.

దేవాలయాలకు పూర్వ వైభవం



బోనాల పండుగకు రూ.21వేల విరాళం

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండలంలోని కొత్తపేట గ్రామంలో బోనాల పండుగ కు ఉమ్మడి మెదక్ జిల్లా డిసిసిబి డైరెక్టర్ బట్టు అంజిరెడ్డి తన సొంతంగా రూ.21వేలను ఆత్మ కమిటీ ఛైర్మన్ గుండా రంగారెడ్డి తో కలిసి లింగారెడ్డి కోత్తపేట ఉపసర్పంచ్ మహేష్,బిఆరెస్ మండల్ పార్టీ ఉపాధ్యక్షుడు బత్తిని శ్రీనివాస్, కొత్తపేట గ్రామ కమిటీ ముదిరాజ్ అధ్యక్షుడు జంగ రాజు, దేవేందర్ రెడ్డి మైపాల్ రెడ్డి, బిక్షపతి, వెంకటేష్, శేఖర్, కర్ణాకర్, శ్రీకాంత్, మహేష్, కు విరాళం గా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామ ఉపసర్పంచ్ మరియు గ్రామ ప్రజల కోరిక మేరకు ఉప సర్పంచ్ మహేష్ అడిగిన నగదు అందించడం జరిగింది అన్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తరువాతనే ఆలయాలకు పూర్వ వైభవం వచ్చింది అన్నారు. ప్రజలకు , శ్రీ దుర్గమ్మ తల్లి పోచమ్మ తల్లి ఆశీస్సులు అందరి పై ఉండాలని అన్నారు.

ముదిరాజ్ భవనానికి మంత్రి శంకుస్థాపన

నవ తెలంగాణ-మెదక్ టౌన్

జిల్లా కేంద్రమైన మెదక్ పట్టణంలో ముదిరాజ్ భవనానికి రాష్ట్ర ఆర్థిక శాఖ మంత్రి హరీష్ రావు సోమవారం రాత్రి శంకుస్థాపన చేశారు. ఆత్మగౌరవ భవనాలకు ఉమ్మడి మెదక్ జిల్లా వేదిక అయిందని, జహిరాబాద్, సంగారెడ్డి, గజ్వేల్, సిద్దిపేటలో భవనాలు ఏర్పాటయ్యాయి అన్నారు. సమాజంలో ముందుకు సాగేందుకు ఆత్మగౌరవ భవనాలు ఎంతగానో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. దాదాపు 1000 కోట్లు ఖర్చు చేసి ముదిరాజ్ సామాజిక వర్గానికి రాష్ట్ర ప్రభుత్వం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టిందన్నారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో కాంగ్రెస్ పాలనలో చెరువులో బోరు వేసి నీళ్లు తీసుకున్న రోజులు నుండి ఇప్పుడు చెరువులో నీళ్ల



ఎక్కువ అయ్యేవరకు వచ్చిందన్నారు. తెలంగాణలో మత్స్యకారుల సంఘం లో నాలుగు లక్షల మంది సభ్యత్వం నమోదయిందని, తెలంగాణ రాకముందు రెండు లక్షలు మాత్రమే ఉండేదన్నారు. శాసన మండల డిప్యూటీ ఛైర్మన్ గా బండ ప్రకాష్ కు అవకాసం ఇచ్చామన్నారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి తెలంగాణ ప్రభుత్వం తగిన గౌరవాన్ని ఇస్తుందన్నారు. భవిష్యత్తులో ముదిరాజ్ సామాజిక వర్గం నుండి ఎమ్మెల్యేలు రావాలని కోరుకుంటున్నాము అన్నారు.

రోడ్డు ప్రమాదంలో విద్యార్థి మృతి

నవతెలంగాణ-జగదేవపూర్

జగదేవపూర్ మండల కేంద్రంలో గల అక్షర పాఠశాల విద్యార్థి ఆంజనేయులు (12) రోడ్డు ప్రమాదంలో సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు. విషయం తెలుసుకున్న పాఠశాల కరస్పాన్డెంట్ రామస్వామి, ప్రిన్సిపాల్ సంతోషి జ్యోతి, వైస్ ప్రిన్సిపాల్ సుదర్శన్ ఉపాధ్యాయులు రేణుక, ఉపాధ్యాయ బృందం ఆంజనేయులు ఇంటికి చేరుకుని మృతదేహానికి పూల మాల వేసి నివాళులర్పించారు.గ్రామస్తులు తెలిపిన వివరాల ప్రకారం ఆంజనేయులు తల్లిదండ్రులతో కలసి బంధువుల ఇంటికి వేళ్ళారు సోమవారం తెల్లవారు జామున తిరిగి ఇంటికి వస్తుండగా టాటా సుమో అదుపుతప్పి బోల్తాపడింది. ఈ ప్రమాదంలో ఆంజనేయులు అక్కడికక్కడే మృతి చెందగా తల్లిదండ్రులకు తీవ్రమైన గాయాలు అయ్యాయి

ఇండియన్ ఐడల్‌లో సత్తా చాటిన సిద్దిపేట బిడ్డ

నవ తెలంగాణ - సిద్దిపేట : సిద్దిపేట కు చెందిన గుమ్మన గారి లాస్య ప్రియ ఆహా అప్ లో జరిగిన ఇండియన్ ఐడల్ సీజన్ 2 లో రెండవ రన్నర్ గా నిలిచి తన సత్తా చాటుకుంది. మొదటి నుంచి పట్టుదలతో తన సంగీత ప్రదర్శన చెస్తు ప్రేక్షకులకు అలరింపజేసింది. ప్రోగ్రాం జరుగుతున్న క్రమంలో మంత్రి హరీశ్ రావు లాస్య ప్రియకు తన ఆశీస్సులతో స్ఫూర్తినిచ్చారు. పట్టుదల తో లాస్య ప్రియ ఫైనల్ కు చేరి సీజన్ 2 లో రెండవ రన్నర్‌గా నిలిచింది. ఈ సందర్భంగా మంత్రి హరీష్ రావు తన ట్విట్టర్ వేదికగా అభినందించారు. లాస్య ప్రియ తన సంగీత కళతో సిద్దిపేటకు, తల్లి తండ్రుల కలను నిజం చేసిందన్నారు. ఈ సందర్భంగా ఇండియన్ ఐడల్ తెలుగు -2023 సింగింగ్ కాంపిటీషన్ లో రన్నర్ అప్ గా నిలిచిన సిద్దిపేట ముద్దుబిడ్డ లాస్య ప్రియ కు హృదయ పూర్వక అభినందనలు, భవిష్యత్‌లో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షిస్తున్నాను. తెలుగు సంగీతంలోని మాధుర్యాన్ని అద్భుతంగా ఆవిష్కరించిన గాయకులందరికి గొప్ప భవిష్యత్ ఉండేలా దీవించాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నానని తన ట్విట్టర్ ద్వారా శుభాకాంక్షలు తెలియ జేశారు.